www.apteachers.in

# పాఠశాల విద్యాశాఖ - తెలంగాణ ప్రభుత్వం

## ప్రాథమిక పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్

## 2014 - 2015

పిల్లలు జాతి సంపద. వారిలో దాగి ఉన్న వైయక్తిక ప్రతిభ, వృత్వత్తులను వెలికితీసి నాణ్యమైన విద్య ద్వారా అభివృద్ధి పరచి, వారిని, వారివారి అభిలషణీయమైన రంగాలలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనేదే పాఠశాల విద్యాశాఖ సంకల్పం. ఈ దిశలో రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (SCERT) హైదరాబాద్ దేశంలోనే ఉత్తమోత్తమ విద్యావేత్తల సహకారంతో, రాష్ట్రంలో ఉన్న అందరి (విద్యలో భాగస్వాములైన ఎల్లరను) ఆలోచన విధానాలను దృష్టిలో ఉంచుకొని బాలల విద్యా హక్కు చట్టం-2009, NCF -2005లకు అనుగుణంగా చక్కని విద్యా ప్రణాళిక (Curriculum) రూపొందించినది. ఇది 2011-12 సంవత్సరం నుండి అమలులోకి వచ్చింది. పాఠశాల విద్యకు ఇదే పునాది. దీనిలో భాగమే పాఠశాల విద్య (1 నుండి 10 తరగతుల)పై "రాష్ట్ర దృక్పథం" (Vision of the A.P. State) తయారు చేయబడింది, అది

## రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధిపత్రం-2011

### రాష్ట్ర దృక్పథం (Vision of the State)

ఇతరులను సరిగా అర్థం చేసుకుంటూ బాధ్యతాయుతులైన పౌరులుగా పిల్లలందరూ రూపొందేందుకు ఉన్నత ప్రమాణాలుగల నాణ్యమైన విద్యను పిల్లలందరికీ అందజేయడమే రాష్ట్రదృక్పథం. పిల్లలు వాళ్ల పరిసరాల పట్ల అవగాహన కలిగి ఉండి దాన్ని గురించి విమర్శనాత్మకంగా ఆలోచించాలి. వాళ్లు శ్రద్ధగా వినాలి. నిర్భయంగా మాట్లాడాలి. చదివినదీ, విన్నదీ అర్థం చేసుకోవాలి. అంతేకాక దాన్ని ప్రశ్నించగలగాలి. స్నేహపూరితమైన సహజ అభ్యసన వాతావరణంలో తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించేందుకు, సందేహ నివృత్తి చేసుకునేందుకు ఉపాధ్యాయులు దోహదపడాలి. పిల్లల నైపుణ్యాలను పెంపొందిస్తూ అర్థవంతమైన బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. ఉపాధ్యాయులు సమాజం నుండి నేర్చుకుంటూ, నేర్చుకున్న ప్రతిదాన్ని తరగతి గదిలో అన్వయించాలి. పాఠశాల తమదనే భావన తల్లిదండ్రులలోనూ, సమాజంలోనూ ఉండాలి. వాళ్లు పాఠశాల కార్యకలాపాల్లో పాల్గొనాలి. యాంత్రికత, భౌతికత, పోటీతత్వం ప్రబలమవుతున్న ఈ ప్రపంచంలో సహకారం, ప్రతిస్పందన, మానవీయ, నైతిక విలువలకు పాఠశాల స్థానం కల్పించాలి.

మీ ముందున్నది అదే లక్ష్యం, అదే దృక్పథం. ఈ దృష్ట్యా విద్యా విషయక క్యాలెండర్ రూపొందించబడినది. దీని అమలులో కీలకపాత్ర పోషించేవారు ఉపాధ్యాయులే ! వారి అంకిత భావాలు, సామర్థ్యాలు, బోధనా నైపుణ్యాలు, కార్యశీలతలే మన లక్ష్యాలను దరిచేరుస్తాయి అని ఆశిస్తూ, పిల్లలకు మంచి భవిష్యత్తును ఆకాంక్షిస్తూ...

విద్య మా హక్కు
సర్వ శిక్షా అభియాన్
అందరూ చదవాలి - అందరూ ఎదగాలి

కమీషనర్ మరియు సంచాలకులు,
పాఠశాల విద్య,
తెలంగాణ, హైదరాబాదు.

రాష్ట్ర పథక సంచాలకులు,
తెలంగాణ సర్వ శిక్ష అభియాన్,
హైదరాబాదు.

www.apteachers.inwww.apteachers.in

www.apteachers.in

# ఉపాధ్యాయులకు ప్రత్యేక సూచనలు

- ఈ క్యాలెండర్‌లో పొందుపరచిన అన్ని విషయాలను ఖచ్చితంగా అమలు జరపాలి. జిల్లా విద్యాశాఖాధికారి, ప్రాజెక్టు అధికారి (సర్వశిక్షా అభియాన్), ప్రధానోపాధ్యాయులు / మండల విద్యాధికారుల సమావేశాలను రెండు మాసాలకొకసారి నిర్వహించాలని నిర్ణయించారు. ఒకవేళ అత్యవసర పనులతో మండల విద్యాధికారులతో/ ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించవలసి వస్తే పాఠశాల పనివేళల తర్వాతనే నిర్వహించాలని సూచించారు. విద్యా బోధన కుంటుపడకుండా ఉండడమే ఈ సూచనల ముఖ్య ఉద్దేశ్యం.
- ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు పాఠశాలలో **ప్రవేశాన్ని** జూన్ 1 నుండే కల్పించారు. ఇందుకు వీలుగా ఈ సంవత్సరం అన్ని పాఠశాలలు ప్రవేశానికి సిద్ధంగా ఉంటాయి. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలి. బోధన జూన్ 12 నుండి ప్రారంభమవుతుంది. జూన్ 1 నుండి 12 వరకు పాఠశాలల్లో ఇందుకు అవసరమైన పనులను చేపడతారు. సామాగ్రిని సిద్ధం చేసుకుంటారు. పరిశుభ్రతను పాటిస్తారు.
- బడి బయటి పిల్లల నమోదు, తరగతి సంసిద్ధత మొదలగు అంశాలను జూన్ నెలలోనే పూర్తి చేయడం జరుగుతుంది. ఈ విషయాలను **ఆగష్టు**లో సమీక్ష చేసి ప్రభుత్వానికి నివేదిక కూడా పంపడం జరుగుతుంది. తరవాత నెలల్లో క్యాలెండర్‌లో పొందుపరచిన విధంగా పాఠ్యాంశాల బోధన, సహపాఠ్య కార్యక్రమాలను నిర్వహిస్తారు.
- ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్య కార్యక్రమాలను **(ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్)** పాఠశాల కార్యక్రమాలతో అనుసంధిస్తూ బోధన చేయడం జరుగుతుంది. వీటికి సంబంధించిన విషయాలను క్యాలెండర్‌లో పొందుపరిచారు.
- **'బాలికా చేతనా'** కార్యక్రమాలను కూడా పొందుపరచి ప్రతి మూడునెలలకొకసారి బాలికల/ బాలురను (బాలికా సంఘాలు) సమాయత్తం చేస్తూ బాలికలపై వివక్షతలను తగ్గించే దిశలో జరిగే కార్యక్రమాలను క్యాలెండర్‌లో పొందుపరిచారు.
- పిల్లలు పాఠశాలలో చేరగానే తెలుగు, గణితం... వంటి సబ్జక్టులలో విద్యార్థుల స్థాయిని తెలుసుకొని తరగతిలో కొనసాగడానికి అవసరమైన అభ్యాసాన్ని కల్పించాలి. పిల్లలందరూ కనీసం చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు చేయగలిగేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఇవి చేయగలిగిన పిల్లలు మాత్రమే మిగతా విషయాలను నేర్చుకోగలుగుతారు.
- ఈ సంవత్సరం **పాఠశాల యాజమాన్య కమిటీ** (ఎస్.ఎం.సి.) సమావేశాలు ప్రతి **రెండు నెలలకొకసారి** జరిగేలా నిర్ణయించడం జరిగింది. ఏ ఏ మాసాలలో సమావేశాలు నిర్వహించాలి? ఏమి చర్చించాలి? అనే అంశాలను ఈ క్యాలండర్‌లో పొందుపరచడం జరిగింది.
- పిల్లలు నేర్చుకోవడం తరగతి గదులకే పరిమితం కాకుండా, బాహ్య ప్రపంచంలో పరిసరాలను పరిశీలించడం, ప్రతిచర్యలు జరపడం ద్వారా నేర్చుకోవాలి. ఇందుకోసం నూతన పాఠ్యపుస్తకాలలో ప్రాజెక్టు పనులు ఉన్నాయి. కాబట్టి పిల్లల అభ్యసనంలో భాగంగా తప్పనిసరిగా పిల్లలను పరిసరాలలోకి, సమాజంలోకి తీసుకెళ్ళడం ద్వారా వారి జ్ఞాన నిర్మాణానికి తోడ్పడాలి.
- ఈ సం॥లో జరిగే నాలుగు పాఠశాల కాంప్లెక్సు సమావేశాలను విద్యార్థుల ప్రగతికి ఎలా వినియోగించుకోవాలో ఏ నెలలో నిర్వహించాలో కూడా క్యాలెండర్‌లో సూచించారు.
- **విద్యా మేళాలు** డిసెంబర్ నెలలోపే పూర్తి చేయాలని నిర్ణయించారు. వీటిని డిసెంబర్ మాసంలో జరిగే స్కూల్ కాంప్లెక్సు సమావేశాలలోనే నిర్వహించాలి. వీటి సక్రమ నిర్వహణకు నవంబరు మాసంలోనే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని క్యాలెండర్‌లో సూచించారు.
- పాఠశాల పనిగంటలను RTE ప్రకారం పెంచడం జరిగింది. తద్వారా విద్యార్థుల అభ్యసన సమయంలో ఉపాధ్యాయుల తయారీ, విద్యా సహపాఠ్య కార్యక్రమాల నిర్వహణ, తదితర అంశాలపై దృష్టి ఉంచడం జరిగింది. వివిధ పాఠశాలల కాలనిర్ణయ పట్టికను క్యాలెండర్‌లో పొందుపరిచారు.
- విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో ఏమి నేర్చుకున్నారో తెలపడానికి **మార్చి** మాసంలో వారి వారి పాఠశాలల్లో విద్యా, విద్యేతర అంశాలపై ప్రదర్శనలు, పోటీలు, కృత్యాల నిర్వహణ జరుగుతాయి. వీటిని వార్షికోత్సవం సందర్భంగా విజయవంతంగా అన్ని పాఠశాలల్లో నిర్వహించాలి.
- ఈ సంవత్సరంలో వినియోగదారుల క్లబ్బులను పాఠశాలల్లో పిల్లలతో ఏర్పాటు చేసి మధ్యాహ్న భోజన పథకం, పర్యావరణం వంటి అంశాలపై చర్చించడం జరుగుతోంది. NGC, NCC, Scouts and Guides వంటి కార్యకలాపాలను సక్రమంగా, విజయవంతంగా నిర్వహించాలని క్యాలెండర్‌లో సూచించడం జరిగింది.
- నిరంతర సమగ్ర మూల్యాంకనం నిర్వహణకు సంబంధించిన తేదీలు, సమాచారాన్ని కూడా క్యాలండర్‌లో పొందుపరిచారు.

www.apteachers.inwww.apteachers.in

www.apteachers.in

# ప్రాథమిక పాఠశాలల కాలనిర్ణయ పట్టిక

### ఎ. రాష్ట్రంలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు

| 1 నుండి 5 మరియు 6, 7 తరగతులకు | మొదటి గంట | రెండవ గంట | స్కూల్ అసెంబ్లీ | మొదటి పీరియడ్ | రెండవ పీరియడ్ | స్వల్ప విరామం | మూడవ పీరియడ్ | నాల్గవ పీరియడ్ | భోజన విరామం | ఐదవ పీరియడ్ | ఆరవ పీరియడ్ | స్వల్ప విరామం | ఏడవ పీరియడ్ | ఏనిమిదవ పీరియడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 9-00 | 9-05 | 9-05 నుండి 9-15 | 9-15 నుండి 10-00 | 10-00 నుండి 10-40 | 10-40 నుండి 10-50 | 10-50 నుండి 11-30 | 11-30 నుండి 12-10 | 12-10 నుండి 1-10 | 1-10 నుండి 1-50 | 1-50 నుండి 2-30 | 2-30 నుండి 2-40 | 2-40 నుండి 3-20 | 3-20 నుండి 4-00 |
| కేటాయించిన సమయం | | | 10 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ |

### బి. రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలకు, హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలకు

| 1 నుండి 5 తరగతులకు | మొదటి గంట | రెండవ గంట | స్కూల్ అసెంబ్లీ | మొదటి పీరియడ్ | రెండవ పీరియడ్ | స్వల్ప విరామం | మూడవ పీరియడ్ | నాల్గవ పీరియడ్ | భోజన విరామం | ఐదవ పీరియడ్ | ఆరవ పీరియడ్ | స్వల్ప విరామం | ఏడవ పీరియడ్ | ఏనిమిదవ పీరియడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 9-00 | 9-05 | 9-05 నుండి 9-15 | 9-15 నుండి 10-00 | 10-00 నుండి 10-40 | 10-40 నుండి 10-50 | 10-50 నుండి 11-30 | 11-30 నుండి 12-10 | 12-10 నుండి 1-10 | 1-10 నుండి 1-50 | 1-50 నుండి 2-30 | 2-30 నుండి 2-40 | 2-40 నుండి 3-20 | 3-20 నుండి 4-00 |
| కేటాయించిన సమయం | | | 10 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ |

**సూచనలు :** హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో గల పాఠశాలలకు, రంగారెడ్డి జిల్లాలో గల పాఠశాలలకు ప్రాంతాలనుబట్టి కాలనిర్ణయ పట్టిక (వ్యవధి తగ్గకుండా) ఆమోదించుటకు జిల్లా కలెక్టర్లతో చర్చించి మార్పులు చేర్పులు చేపట్టుకోవచ్చు.

## ప్రాథమిక పాఠశాలల్లో సబ్జెక్టుల వారీగా పీరియడ్ల విభజన

| క్రమ సంఖ్య | సబ్జక్టు/అంశం | ప్రతిపాదించిన పీరియడ్లు |
|---|---|---|
| | అ. భాషలు | |
| 1. | మాతృభాష / ప్రథమ భాష | 10 పీరియడ్లు |
| 2. | ద్వితీయ భాష - ఆంగ్లం | 6 పీరియడ్లు |
| 3. | గ్రంథాలయ పుస్తక పఠనం, ప్రతిస్పందన | 2 పీరియడ్లు |
| | ఆ. భాషేతర అంశాలు | |
| 4. | గణితం | 10 పీరియడ్లు |
| 5. | పరిసరాల విజ్ఞానం | 6 పీరియడ్లు |
| | ఇ. సహపాఠ్య అంశాలు | |
| 6. | ఆరోగ్య వ్యాయామ విద్య | 5 పీరియడ్లు |
| 7. | పని కంప్యూటర్ విద్య | 2 పీరియడ్లు |
| 8. | విలువల విద్య, జీవన నైపుణ్యాలు | 3 పీరియడ్లు |
| 9. | కళలు సాంస్కృతిక విద్య | 4 పీరియడ్లు |
| | మొత్తం పీరియడ్లు | 48 పీరియడ్లు |

www.apteachers.inwww.apteachers.in

www.apteachers.in

# పాఠశాల విద్యాశాఖ – తెలంగాణ ప్రభుత్వం

## ప్రాథమిక పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15

## జూన్ - 2014

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 01.06.2014 నుండి 12.06.2014 వరకు పాఠశాలను ప్రారంభానికి సమాయత్తం చేయాలి. పిల్లల నమోదు ప్రక్రియను ప్రారంభించాలి.
- 12.06.2014 పాఠశాల పునఃప్రారంభం.
- 12.06.2014 ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి కాలనిర్ణయ పట్టిక తయారుచేయాలి. C.C.E.కి అనుగుణంగా కళా, పని, నీతి, వ్యాయామ, ఆరోగ్య, కంప్యూటర్ విద్య మొదలైన వాటిపై బాధ్యతలను పంచాలి.
- 13.06.2014 నుండి 16.06.2014 వరకు ఉపాధ్యాయులకు సబ్జెక్టు వారీగా బాధ్యతలను, తదనుగుణంగా కాలనిర్ణయ పట్టికను, సంస్థాగత ప్రణాళికను రూపొందించుకోవాలి. ఈ విద్యాసంవత్సరంలో సాధించాల్సిన ప్రగతి లక్ష్యాలను నిర్ధారించుకోవాలి.
- 16.06.2014 వరకు పిల్లలందరికీ పాఠ్యపుస్తకాల పంపిణీ చేయాలి.
- ప్రభుత్వ సూచనల మేరకు విద్యా పక్షోత్సవాలు నిర్వహించాలి.
- 1వ తరగతిలో మరియు ఇతర తరగతులలో పిల్లలను చేర్చుకోవాలి. పాఠశాల వదిలి వెళ్ళేవారికి బదిలీ పత్రాలు ఇవ్వాలి.

12.06.2014 నుండి 31.07.2014 వరకు తరగతి వారీగా పిల్లలు ఆశించిన స్థాయిని పొందడానికి సంసిద్ధత కార్యక్రమాలను నిర్వహించాలి. ఏయే సామర్థ్యాల్లో పిల్లలు వెనుకబడ్డారో వారి ప్రత్యామ్నాయ బోధనకు ప్రణాళిక తయారు చేసుకోవాలి. ఈ ప్రణాళికను వెనుకబడ్డ విద్యార్థులకు ఉదయం పూట మాత్రమే నిర్వహించాలి. మధ్యాహ్నం పూట తరగతి సిలబస్‌ను విద్యార్థులందరికి



## పనిదినాలు : 15 రోజులు

## జూన్ - 2014 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | సంసిద్ధతా కార్యక్రమాలు<br>1. పలక | సంసిద్ధతా కార్యక్రమాలు<br>1. సందడే – సందడి | సంసిద్ధతా కార్యక్రమాలు<br>1. తొలకరి చిరుజల్లులు | సంసిద్ధతా కార్యక్రమాలు<br>1. వర్షాలు (గేయం)<br>• పడవలు చేద్దాం (గేయం) | సంసిద్ధతా కార్యక్రమాలు<br>1. స్వతంత్రోత్సవం (గేయం)<br>• తెలివైన జవాబు (కథ) |
| ఇంగ్లీష్ | School readiness programme | 1. At the Zoo | 1. Talking Train | Readiness Programme | Readiness Programme |
| గణితం | పూర్వగణిత భావనలు (5)<br>ఆకారాలు (12) | సంసిద్ధతా కార్యక్రమాలు<br>20 వరకు సంఖ్యలు | సంసిద్ధతా కార్యక్రమాలు | వివిధ వస్తువులు –<br>వేరు వేరు ఆకారాలు | పెద్ద సంఖ్యలు |
| పరిసరాల విజ్ఞానం | 1. మన కుటుంబం (5)<br>కుటుంబ సభ్యులు,<br>చుట్టూ ఉన్న కుటుంబాలు<br>2. పాఠశాల (10)<br>నాబడి, నాతోటి విద్యార్థులు | 1. మన కుటుంబం (4)<br>కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు<br>2. పండుగలు (3)<br>పాఠశాలలోని సభ్యులు<br>నాకు మా బడి అంటే ఇష్టం | 1. కుటుంబం (10) | 1. కుటుంబ వ్యవస్థ –మార్పులు | 1. జంతువులు – మన జీవనాధారం |
| వ్యాయామ-ఆరోగ్య విద్య | | | | | |
| సాంస్కృతిక-కళావిద్య | | | | | |
| కంప్యూటర్ విద్య – పనివిద్య | | | What is ICT? | What is ICT? | What is ICT? |
| | – | – | పౌష్టికాహారం | పౌష్టికాహారం | పౌష్టికాహారం |
| విలువల విద్య – జీవన నైపుణ్యాలు | 1. మాట్లాడుదాం | 1. పంజరంలోని చిలుక | 1. ఎవరికి ఆటంకం కారాదు | 1. ప్రశ్నిద్దామా! | 1. స్వేచ్ఛ |

### ప్రార్థన సమావేశం - నిర్వహణ - సూచనలు

#### పాఠశాల ప్రార్థన సమావేశం (అసెంబ్లీ)లో నిర్వహించాల్సిన అంశాలు

1. వందేమాతరం
2. జయజయహే తెలంగాణ.......... లేదా ప్రభుత్వం నిర్ధారించిన గీతం
3. విద్యార్థుల ప్రతిజ్ఞ సోమ, మంగళ, బుధ (ప్రథమ భాషలో) గురు, శుక్ర, శని (ఆంగ్లంలో)
4. సూక్తి సుధ
5. పచ్చదనం-పరిశుభ్రత, ఆరోగ్యంపై సూచనలు
6. నేటి వార్తలలోని ముఖ్యాంశాలు, స్థానిక వార్తలు
7. Thought for the day లేదా 'మా ప్రశ్న - మీ జవాబు' (GK ప్రశ్న)
8. ప్రధానోపాధ్యాయుల సందేశం, ముఖ్య ప్రకటనలు
9. జాతీయ గీతం (తప్పులు, ఉచ్చారణా దోషాలు లేకుండా 'జాతీయ గీతం' ఆలపించాలి)

**సూచనలు :**

1. మొదటి గంటకే ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ ప్రార్థన స్థలానికి చేరుకోవాలి. రెండవ గంటకు ప్రార్థన నిర్వహణ ప్రారంభమవ్వాలి.
2. ప్రార్థన సమావేశానికి ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరు కావాలి. ఆయా తరగతులవారీగా విద్యార్థులు క్రమశిక్షణతో, వరుస క్రమంలో ఉండేట్లు తరగతి ఉపాధ్యాయులు చూడాలి.
3. నేటిసూక్తి కోసం 'సూక్తి సుధ'లోనివి గాని, సేకరించిన సూక్తులుగాని, రోజుకు ఒకటి చొప్పున ప్రార్థనా సమయంలో ఉపాధ్యాయులు / విద్యార్థులు వినిపించాలి.
4. ఉపాధ్యాయులు ప్రార్థనలో విధిగా పాల్గొనాలి. ఉపాధ్యాయులు ఏ కారణం చేతనైనా ప్రార్థనకు హాజరుకాకపోతే వారు ఉదయంపూట సి.ఎల్ (CL) లేదా అర్హతగల్గిన సెలవు పెట్టాలి.
5. వినూత్న కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులను అభినందించాలి. వారు సేకరించిన, రాసిన, గీసిన అంశాలు ప్రదర్శించాలి.
6. ప్రార్థన సమావేశంలో ప్రధానోపాధ్యాయుల సందేశం కోసం కేటాయించబడిన సమయంలో ప్రధానోపాధ్యాయులు/ ఉపాధ్యాయులు/ పిల్లలు జాతీయ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల గురించి లేదా పర్యావరణ పరిరక్షణ మొదలైన అంశాలపై సందేశం ఇవ్వాలి.
7. పిల్లల పుట్టిన రోజులను గుర్తించి ప్రార్థనా సమయంలో వారికి శుభాకాంక్షలు తెలియజేయాలి.
8. ఆయా నెలల్లో వచ్చే ముఖ్యమైన తేదీ ప్రాముఖ్యతను విద్యార్థులు తెలుసుకొనేటట్లు ప్రధానోపాధ్యాయులు / ఉపాధ్యాయులు విధిగా ప్రార్థనా సమయంలో తెలియజేయాలి..

#### బాలికా చేతన కార్యక్రమం

**లక్ష్యాలు :**

- జీవితంలో ఎదురయ్యే సమస్యలను, కష్టాలను ధైర్యంగా ఎదుర్కొనే విధంగా ఆడపిల్లలను తయారుచేయడం.
- ఆడపిల్లల స్కూలులో మరియు వెలుపల ఎదుర్కొంటున్న సమస్యలను ఉపాధ్యాయులు అర్థం చేసుకొని ఆ సమస్యలను పరిష్కరించుడానికి అవసరమైన పరిష్కార మార్గాలను ఆడపిల్లలతో చర్చించి నిర్ణయాలు తీసుకొనే విధంగా ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం. ఉపాధ్యాయులకు తగిన శిక్షణను ఏర్పాటు చేయడం.
- ప్రతి బాలిక ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలను చేపట్టడం.
- బాలల హక్కులు, బాల్యవివాహాలు, వివక్ష, హింస గురించి అవగాహన కల్పించడం
- బాలికలు వారివారి లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని సాధించడానికి తగినట్లుగా సాధికారులను చేయడం.
- రోజు వారి జరుగుతున్న సంఘటనల పై వార్తాపత్రికలు, టి.వి.లలో వస్తున్న కథనాలపై చర్చించి వాస్తవాలను అర్థం చేసుకొనే విధంగా అవగాహన కల్పించడం.
- బాలికలను ఉత్తేజ పరిచి, వారి సమయాన్ని సేవలను పాఠశాల అభివృద్ధి కోసం, పరిసరాల పరిరక్షణ కోసం పాఠశాల ఆవరణలో మొక్కలను పెంచడానికి వినియోగించేలా చేయడం.
- పరిసరాల పరిరక్షణ, సామాజిక బాధ్యత, ప్రకృతి వనరులను సక్రమంగా వినియోగించుకోవడానికి ముందు తరాల వారికి అందించే విషయంలో అవగాహన కల్పించడం.
- వారి భవిష్యత్తు పట్ల అవగాహన కల్పించడం. వారి పరిస్థితులకు అనుకూలంగా ప్రవర్తించే విధంగా శిక్షణ ఇవ్వడం.
- బడిబయట బాల బాలికలను అందరిని పాఠశాలలో నమోదు చేయడం.
- పాఠశాలలో బాలికలకు స్నేహపూరిత వాతావరణాన్ని కల్పించడం.
- బాలికలు బడి మధ్యలో మానేయకుండా పదవ తరగతి పూర్తి చేసే విధంగా ప్రోత్సహించడం.

**పైన పేర్కొన్న లక్ష్యాలను సాధించడం కోసం ఈ జీవన నైపుణ్యాలను బాలికలకు అందించాలి.**

- మంచి అలవాట్లు.
- నిర్ణయాలు తీసుకోవడం మరియు సమస్యలను పరిష్కరించడం.
- సహానుభూతి మరియు జట్టుగా పనిచేయడం.
- స్వీయ అవగాహన.
- విమర్శనాత్మకంగా మరియు సృజనాత్మకంగా ఆలోచించడం.
- భావప్రసార నైపుణ్యాలను అందించడం.
- సాధికారతను కలిగించడం.
- ఒత్తిడిని ఎదుర్కోవడం.
- యాజమాన్య నైపుణ్యాలను కలిగించడం.
- కౌమారదశలో ఆరోగ్యం మరియు పునరుత్పత్తి ఆరోగ్యం పట్ల అవగాహన.

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- **"బాలికా చేతన"** కార్యక్రమాల కోసం **'బాలికా'** సంఘాలను ఏర్పాటు చేసి బాధ్యతను అప్పగించాలి.
- నాలుగో వారంలో **"S.M.C"** ని ఏర్పాటు చేయాలి, మొదటి సమావేశాన్ని నిర్వహించాలి.
- 26.06.2014 నుండి 29.06.2014 వరకు పాఠశాల గ్రంథాలయం, ప్రయోగశాల, బోధనాభ్యసన సామగ్రి వినియోగం కోసం సిద్ధం చేయాలి.
- పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోడానికి CCE రిజిష్టరును సిద్ధం చేసుకోవాలి.
- 1 నుండి 5 తరగతులలో పాఠాలకనుగుణంగా సంసిద్ధతా కార్డులు, స్నేహబాల కార్డులను బోధనాభ్యసన ప్రక్రియల్లో వినియోగించాలి. పిల్లలకు కార్డుల ద్వారా జట్లలో అభ్యాసనం కల్పించాలి.
- "విందాం నేర్చుకొందాం", రేడియో కార్యక్రమం పిల్లలకు వినిపించడానికి రేడియోను సిద్ధం చేసుకోవాలి.
- పరిసరాలలో బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలందరినీ చేర్చుకొని రిజిష్టర్‌లో నమోదు చేయాలి. ఈ విషయానికై బోధనా అభ్యసనకు ఉపయోగించే విలువైన కాలాన్ని వృధా చేయకూడదు.

www.apteachers.in

# పాఠశాల విద్యాశాఖ – తెలంగాణ ప్రభుత్వం

## ప్రాథమిక పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15

## జూలై - 2014



### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 09.07.2014 నాటికి CwSN పిల్లలను గుర్తించి వారికి ఉపకరణాలు, ఉపకారవేతనాల కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తులు పంపాలి.
- జూన్, జూలై మాసాల్లో పూర్తయిన పాఠాల ఆధారంగా మొదటి నిర్మాణాత్మక మూల్యాంకనం ($FA_1$) ఫలితాలను C.C.E. రిజిష్టర్‌లో నమోదు చేయాలి.
- సంసిద్ధత కార్డునుపయోగించి తరగతిలో కొనసాగుటకు కావలసిన కనీస సామర్థ్యాలు పొందేలా అభ్యాసం కల్పించాలి.
- ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులు తదుపరి వారానికి బోధనా ప్రణాళికను తదునుగుణంగా టి.ఎల్.ఎం. సిద్ధం చేసుకోవాలి.
- 3వ వారంలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిపై చర్చించాలి. తదుపరి మాసానికి లక్ష్యాలను నిర్ధారించాలి.
- ఉపాధ్యాయులందరూ **పాఠశాల కాంప్లెక్స్** సమావేశానికి హాజరుకావాలి.
- ప్రాజెక్టు పనిలో భాగంగా ఈ మాసంలో విద్యార్థులను **వ్యవసాయ/ పర్యావరణ** విషయాల అవగాహన కొరకై గ్రామంలో ఆయా కాలానికి సంబంధించిన పంటల సమాచారాన్ని **'సందర్శన'** ద్వారా అందచేయాలి.

## పనిదినాలు : 25 రోజులు

## జూలై - 2014 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | సంసిద్ధతా కార్యక్రమాలు<br>2. పడవ 3. ఉడత 4. బలపం | సంసిద్ధతా కార్యక్రమాలు<br>2. దీపావళి 3. జాబిల్లిరావే 4.కోతి గొను | 2. బాలభీముడు (8) ● సీసాభూతం (1)<br>3. దారితప్పిన బాలు (8) | 2. సూదికథ (కథ) 3. బాలతిమ్మరుసు (కథ) 4. చిన్నారికల (కథనం)<br>● సరోజినీనాయుడు (వ్యాసం) | 2. సహవాసం (కథనం) 3. త్రిలింగాలు (వ్యాసం)<br>4. మా తోట (గేయం) ● శిబిచక్రవర్తి (కథ) |
| ఇంగ్లీష్ | 1. Ammu and her family | 1. Visit to Uncle's house | 1. Talking Train | 1. The Pancake Lollipop Lady<br>Monkeys Go Fasting | 1. Let's be Friends<br>The Best of Friends True Friendship |
| గణితం | 1 నుండి 5 వరకు సంఖ్యలు (10)<br>6 నుండి 9 వరకు సంఖ్యలు (15) | సంసిద్ధతా కార్యక్రమాలు<br>10 నుండి 99 వరకు – పునశ్చరణ (25) | ఆకారాలు – ఆకృతులు (20)<br>సంఖ్యలు (1) | ● ఏ వైపు నుండి – ఎలా కన్పిస్తుంది?<br>● మరికొన్ని ఆకారాలు<br>● సంఖ్యలను తెలుసుకొందాం | ● గుణించు భాగించు |
| పరిసరాల విజ్ఞానం | 3. మన శరీరం (10)<br>● శరీర బయటి భాగాలు<br>● తలలోని భాగాలు<br>4. ఆటలు<br>● ఇంట్లో ఆడే ఆటలు ● ఆటల సామగ్రి<br>5. కాలాలు | 4. మన శరీరం (3)<br>● శరీర బయటి భాగాలు – చేసే పనులు<br>5. మనం ఆడే ఆటలు (4)<br>● పాఠశాల/ గ్రామంలో ఆడే ఆటలు ● జట్టు ఆటలు<br>6. కాలాలు (3)<br>● కాలాల ప్రభావం – మానవుని జీవనం | 2. ఎవరేం పనిచేస్తారు? (10)<br>3. ఆడుకుందాం (8) | 2. ఆటలు–నియమాలు<br>3. రకరకాల జంతువులు | 2. వ్యవసాయం–పంటలు<br>3. మనం చెట్లను పెంచుదాం!<br>4. పౌష్టికాహారం |
| వ్యాయామ–ఆరోగ్య విద్య | వామింగ్ అప్, ప్రకృతి సిద్ధమైన కృత్యాలు | వామింగ్ అప్, మార్చింగ్ | వామింగ్ అప్, కెలస్థనిక్స్ | వామింగ్ అప్, కెలస్థనిక్స్ | వామింగ్ అప్, కెలస్థనిక్స్ |
| | శరీరం, పరిసరాలు | శరీరం, పరిసరాలు | తలలో పేలు | వ్యక్తిగత పరిశుభ్రత | ఆరోగ్యం–రోగం, శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం |
| కళలు – సాంస్కృతిక విద్య | చిత్రలేఖనం: నచ్చిన బొమ్మ, మట్టితో బొమ్మలు<br>క్రాఫ్ట్: ఒరిగామి (పువ్వు)<br>సంగీతం: పాఠ్యపుస్తకంలోని గేయాలు<br>థియేటర్: అభినయ గేయాలు | చిత్రలేఖనం: నచ్చిన బొమ్మ, మట్టితో బొమ్మలు<br>క్రాఫ్ట్: ఒరిగామి (చెట్టు)<br>సంగీతం: పాఠ్యపుస్తకంలోని గేయాలు<br>థియేటర్: అభినయ గేయాలు | చిత్రలేఖనం: నచ్చిన బొమ్మ, మట్టితో బొమ్మలు<br>క్రాఫ్ట్: ఒరిగామి (కుందేలు)<br>సంగీతం: పాఠ్యపుస్తకంలోని గేయాలు<br>థియేటర్: అభినయ గేయాలు | చిత్రలేఖనం: నచ్చిన బొమ్మ, మట్టితో బొమ్మలు<br>క్రాఫ్ట్: ఒరిగామి (సీతాకోకచిలుక)<br>సంగీతం: పాఠ్యపుస్తకంలోని గేయాలు<br>థియేటర్: అభినయ గేయాలు | చిత్రలేఖనం: నచ్చిన బొమ్మ, మట్టితో బొమ్మలు<br>క్రాఫ్ట్: ఒరిగామి (నక్క)<br>సంగీతం: పాఠ్యపుస్తకంలోని గేయాలు<br>థియేటర్: అభినయ గేయాలు |
| కంప్యూటర్ విద్య – పనివిద్య | | | 2. Benefits and limitations of ICT<br>3. Types of ICT Tools | 2. Benefits and limitations of ICT<br>3. Types of ICT Tools | 2. Benefits and limitations of ICT<br>3. Types of ICT Tools |
| | | | ఆరోగ్య విద్య | ఆరోగ్య విద్య | ఆరోగ్య విద్య |
| విలువల విద్య–జీవన నైపుణ్యాలు | 2. ఆడుకుందాం! పాడుకుందాం!<br>3. నాన్నా! పులి వచ్చె! | 2. అత్యాశ<br>3. స్నేహం | 2. స్వేచ్ఛలోనే ఆనందం<br>3. కృతజ్ఞత | 2. తృప్తి పడదాం<br>3. నిజాయితీ | 2. మంచి గుణాలు<br>3. త్యాగం |

## కాలనిర్ణయ పట్టిక - సూచనలు

**ఈ సూచనలు అన్ని పాఠశాలలకు (గ్రామీణ, పట్టణ) వర్తిస్తాయి.**

- విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం పాఠశాల పని దినాలు 220 రోజులకు తగ్గరాదు. వారానికి బడి 45 గంటలు పనిచేయాలి. అంటే రోజు 7 1/2 గంటలు పనిచేయాలి.
- ఉపాధ్యాయులు తమ తరగతికి చెందిన కాలనిర్ణయ పట్టికను తరగతి గదిలో ప్రదర్శించాలి. ప్రధానోపాధ్యాయుని వద్ద అన్ని తరగతులకు చెందిన కాలనిర్ణయ పట్టిక అందుబాటులో ఉండాలి.
- మాతృభాషకు వారానికి 10 పీరియడ్లు, ఆంగ్లానికి 6 పీరియడ్లు, గ్రంథాలయ పుస్తక పఠనం, ప్రతిస్పందనకు 2 పీరియడ్లు, గణితానికి 10 పీరియడ్లు, పరిసరాల విజ్ఞానానికి 6 పీరియడ్లు, ఆరోగ్య వ్యాయామ విద్యకు 5 పీరియడ్లు, పని, కంప్యూటర్ విద్యకు 2 పీరియడ్లు, విలువల విద్య జీవననైపుణ్యాలకు 3 పీరియడ్లు, కళలు సాంస్కృతిక విద్యకు (సంగీతం, నాటకం, చిత్రలేఖనం, నాట్యం)నకు 4 పీరియడ్ల చొప్పున మొత్తం వారానికి 48 పీరియడ్లు కేటాయించాలి.

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- ఉపాధ్యాయులు వరుసగా 3 – 5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- 'విందాం–నేర్చుకుందాం' రేడియో పాఠాలను కాలనిర్ణయ పట్టిక ప్రకారం తరగతివారీగా వినిపించాలి.
- మొదటి వారంలో పాఠశాలలో ఉన్న పిల్లలందరికీ మొదటి **ఆరోగ్య పరీక్షలు** నిర్వహించాలి. అలాగే "Deworming cum Handwashing day" కొరకు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. మండల ఆరోగ్య కేంద్రానికి తెలియజేయాలి. పిల్లల ఆరోగ్య వివరాలు ఆరోగ్య కార్డులో నమోదు చేయాలి. **ఆరోగ్య క్లబ్బును** ఏర్పాటుచేయాలి.
- **రీడింగ్** పీరియడ్‌లో గ్రంథాలయ పుస్తకాలు చదివించాలి. పఠనానంతర కృత్యాలు చేయించాలి.
- కంప్యూటర్లు ఉన్న పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత అభ్యసనం అమలు జరిగేలా చూడాలి.
- నెలకు నిర్ధారించిన ప్రాజెక్టు పనులను పిల్లలతో చేయించాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలుపరచాలి. సమీక్షించాలి.
- వారానికి ఒకసారి మాస్‌డ్రిల్ చేయించాలి.

- గ్రంథాలయ పుస్తకాలు చదవడానికి వారానికి రెండు (2) పీరియడ్లు కేటాయించారు. అనగా నెలకు 8 పీరియడ్లు. వీటిలో 4 పీరియడ్ల చొప్పన తెలుగు, ఇంగ్లీష్‌కు కేటాయించుకోవాలి.
- 'విందాం - నేర్చుకుందాం' రేడియో కార్యక్రమం ద్వారా పాఠాలు ప్రసారమౌతున్న రోజుల్లో ఆ తరగతికి చెందిన కాలనిర్ణయ పట్టికలో స్వల్ప మార్పులు చేసుకోవాలి.
- కంప్యూటర్లు అందుబాటులో ఉన్న పాఠశాలల్లో కంప్యూటరు ఆధారిత అభ్యసనం కోసం తరగతివారీగా కాలనిర్ణయ పట్టికలో సమయాన్ని కేటాయించుకోవాలి.
- ప్రధానోపాధ్యాయుడు కూడా ఏదో ఒక సబ్జెక్టుకు బాధ్యత వహించాలి.
- ఒకటవ తరగతికి రెగ్యులర్ ఉపాధ్యాయుడు మాత్రమే బోధించాలి.
- ఉపాధ్యాయులకు సబ్జెక్టు వారీగా బాధ్యతలు కేటాయించాలి. అంటే ఉపాధ్యాయులు తమకు కేటాయించిన తరగతులకు చెందిన విషయాలను (Subjects) తామే బోధించాలి.
- తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం, ఆంగ్లం సబ్జెక్టుల వలననే ఆరోగ్య విద్య, కళా విద్య, పని విద్య, ఆటలు వ్యాయామ విద్య, మ్యూజిక్ మరియు డాన్స్ వంటి వాటిని కూడా సబ్జెక్టులుగానే భావించాలి. వాటికి కేటాయించిన పీరియడ్లలో తప్పనిసరిగా వాటిపై పిల్లలకు అభ్యాసన ప్రక్రియలు కల్పించాలి.
- ప్రధానోపాధ్యాయుడు ఆ రోజు హాజరుకాని ఉపాధ్యాయుల స్థానంలో తాత్కాలిక కాలనిర్ణయ పట్టికను రూపొందించి అమలు పరచాలి. ఎట్టి పరిస్థితులలోను విద్యార్థులను తరగతి గదిలో ఉపాధ్యాయుడు లేకుండా ఖాళీగా ఉంచరాదు.
- పాఠశాల గ్రంథాలయ పుస్తకాలను రీడింగ్ పీరియడ్‌లో పిల్లలతో చదివించాలి. పిల్లలు ఇంటికి పుస్తకాలను తీసుకెళ్లి చదివేలా వారిని ప్రోత్సహించాలి. వారికి గ్రంథాలయ పుస్తకాలు ఇంటికి ఇవ్వాలి. పుస్తకాలను చదివి బాధ్యతగా వాటిని తిరిగి పాఠశాలకు తెచ్చే యిచ్చే విధంగా అలవాటు చేయాలి.

www.apteachers.inwww.apteachers.in

# పాఠశాల విద్యాశాఖ - తెలంగాణ ప్రభుత్వం
## ప్రాథమిక పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15
## ఆగష్టు - 2014

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 05.08.2014 న **"S.M.C"** సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిని ప్రదర్శించాలి. పిల్లల హాజరు (ఉపస్థితి/ డ్రాపవుట్), మధ్యాహ్న భోజనం అమలు, పాఠశాల నిధుల వినియోగం గురించి చర్చించాలి.
  06.08.2014 ఉపకార వేతనాలకై ప్రతిపాదనలను సాంఘిక సంక్షేమశాఖకు పంపించాలి.
- 14.08.2014 న **స్వాతంత్ర్య దినోత్సవం**ను పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి.
- 15-8-2014 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో బహుమతులు ప్రధానం చేయించాలి.
- 'విందాం - నేర్చుకుందాం' రేడియో కార్యక్రమాన్ని కాలనిర్ణయ పట్టిక ప్రకారం తరగతుల వారీగా వినిపించాలి.
- దూరవిద్య ద్వారా అందించే పాఠ్యాంశాలను పిల్లలకు చూపించాలి.
- పిల్లలందరూ తమ అనుభవాలు, ప్రతిస్పందనలతో డైరీ రాసేలా చూడాలి.



### పనిదినాలు : 23 రోజులు

### ఆగష్టు - 2014 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | 5. అరక 6. జడ<br>7. పనస 8. శనగ | 5. భైరవుడు<br>6. చిట్టిచిట్టిమిరియాలు<br>7. పొట్టేలు కన్నతల్లి | 4. ఏమౌతుందో (7) ● బుతువులు (1)<br>5. పారిపోయిన గిన్నెలు (6) ● దయ(1)<br>6. మహాత్ముడు(7) ● పరుగో పరుగు(1) | 5. జాతీయజెండా (గేయం)<br>6. వినాయకచవితి (వ్యాసం)<br>● రంజాన్ (వ్యాసం) | 5. గోపి దప్పు కథ (కథ)<br>6. అన్నం (వ్యాసం)<br>7. జెండా వెంకయ్య (వ్యాసం) |
| ఇంగ్లీషు | 1. Going to school | 1. Where are you sweety? | 1. The Little Red Hen | 2. The Miller His Son and His Donkey The Little Boy and the Old Man A Man of His Word | 2. Karate Kitten Our Kittens Kari, the Elephant |
| గణితం | 1 నుండి 9 వరకు ముందు, వెనుక, మధ్య సంఖ్యలు ఎక్కువ తక్కువ భావనలు (18)<br>'0' భావన (5) | మూడంకెల సంఖ్యలు (16)<br>మూడంకెల సంఖ్యలను పోల్చడం (7) | సంఖ్యలు (19)<br>కూడిక (4) | ● సంఖ్యలను తెలుసుకొందాం<br>● ఎంత ఎక్కువ - ఎంత తక్కువ?<br>● ఎన్ని రెట్లు | ● గుణించు, భాగించు<br>● స్మార్ట్ టేబుల్స్<br>● పొడవులో చిన్నవి - పొడవులో పెద్దవి |
| పరిసరాల విజ్ఞానం | 6. జంతువులు (20)<br>● మనచుట్టూ ఉన్న జంతువులు/ పక్షులు/ కీటకాలు | 7. జంతువులు (10)<br>● గ్రామంలో ఉండే జంతువులు ● అడవుల్లో ఉండే జంతువులు ● పక్షులు ● కుట్టే కీటకాలు | 4. జంతువులు వాటి నివాసాలు (10)<br>5. మన చుట్టూ ఉన్న మొక్కలు (10) | 4. జంతువుల జీవన విధానం-జీవవైవిధ్యం | 5. మన శరీర భాగాలు<br>6. మన శరీరంలోని వ్యవస్థలు |
| వ్యాయామ-ఆరోగ్య విద్య | వామింగ్ అప్; కెలస్థనిక్స్ | వామింగ్ అప్; మార్చింగ్; కెలస్థనిక్స్ | వామింగ్ అప్; కెలస్థనిక్స్; లయబద్ధమైన కృత్యాలు | వామింగ్ అప్; కెలస్థనిక్స్; లయబద్ధమైన కృత్యాలు | వామింగ్ అప్; కెలస్థనిక్స్; లయబద్ధమైన కృత్యాలు |
| | శరీరం; పరిసరాలు | శరీరం; పరిసరాలు | చిన్న గాయాలు | వ్యక్తిగత పరిశుభ్రత; ఆహారం | గజ్జి లక్షణాలు |
| కళలు-సాంస్కృతిక విద్య | చిత్రలేఖనం: నచ్చిన బొమ్మ, మట్టితో బొమ్మలు<br>క్రాఫ్ట్: కొలాజ్ వర్క్<br>పప్పెట్రీ: తొడుగులు<br>సంగీతం: అభినయ గేయాలు<br>థియేటర్: సంభాషణ | చిత్రలేఖనం: నచ్చిన బొమ్మ, మట్టితో బొమ్మలు<br>క్రాఫ్ట్: కాగితపు పళ్లెం (చేప)<br>పప్పెట్రీ: తొడుగులు<br>సంగీతం: అభినయ గేయాలు<br>థియేటర్: సంభాషణ | చిత్రలేఖనం: నచ్చిన బొమ్మ, మట్టితో బొమ్మలు<br>క్రాఫ్ట్: ఒరిగామి (ఇల్లు), కొలాజ్ వర్క్<br>పప్పెట్రీ: తొడుగులు<br>సంగీతం: అభినయ గేయాలు<br>థియేటర్: సంభాషణ | చిత్రలేఖనం: నచ్చిన బొమ్మ, మట్టితో బొమ్మలు<br>క్రాఫ్ట్: ఒరిగామి (సీతాకోకచిలుక)<br>పప్పెట్రీ: తొడుగులు<br>సంగీతం: అభినయ గేయాలు<br>థియేటర్: సంభాషణ | చిత్రలేఖనం: నచ్చిన బొమ్మ, మట్టితో బొమ్మలు<br>క్రాఫ్ట్: ఒరిగామి (నక్క)<br>పప్పెట్రీ: తొడుగులు<br>సంగీతం: అభినయ గేయాలు<br>థియేటర్: సంభాషణ |
| కంప్యూటర్ విద్య - పనివిద్య | | | 4. Working of a PC - The I-P-O cycle; 5. Parts of Tools | 4. Working of a PC - The I-P-O cycle; 5. Parts of Tools | 4. Working of a PC - The I-P-O cycle; 5. Parts of Tools |
| | | | జనాభా విద్య | జనాభా విద్య | జనాభా విద్య |
| విలువల విద్య-జీవన నైపుణ్యాలు | 4. కలిసి ఉండడం | 4. పంచుకుందాం | 4. చిరునవ్వు | 4. అభినందన | 4. మాట్లాడటం |

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులు తదుపరి వారానికి బోధనా ప్రణాళికను తదనుగుణంగా టి.ఎల్.ఎం. తయారుచేసుకోవాలి.
- 3వ వారంలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిపై చర్చించాలి. తదుపరి మాసానికి లక్ష్యాలను నిర్ధారించాలి.
- అసైన్‌మెంట్‌లో భాగంగా పిల్లలకు ప్రాజెక్టు పనులు ఆయా సబ్జెక్టు వారిగా ఇవ్వాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్స్ మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలు పరచాలి, సమీక్షించాలి.
- మూడు రోజులకు ఒకసారి పిల్లలందరికీ మాస్‌డ్రిల్ నిర్వహించాలి.
- 1-3 తరగతుల్లో అదనపు అభ్యసనం కోసం లైబ్రరీ పుస్తకాలు ఉపయోగించేలా చూడాలి. CALలో పాల్గొనేటట్లు చేయాలి.
- ఉపాధ్యాయులు వరుసగా 3 - 5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- జూన్‌లో నమోదైన విద్యార్థుల సంఖ్య, ప్రస్తుత మాసంలో కొనసాగుతున్న విద్యార్థుల సంఖ్యతో పోల్చి సమీక్షించాలి. ఈ నివేదికను ప్రాజెక్టు డైరెక్టర్, (సర్వశిక్షా అభియాన్) సంచాలకులు, (పాఠశాల విద్యాశాఖ)కు విధిగా పంపాలి.

### ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచనలు

విద్యాహక్కుచట్టం 2009 ప్రకారం ఉపాధ్యాయుల విధులు, బాధ్యతలు :

- అధ్యాయం-2, సెక్షన్-4లో ఆరు సంవత్సరాల వయస్సు పైబడిన పిల్లలు ఎవరైనా పాఠశాలలో చేరకపోతే, చేరినా ఎలిమెంటరీ విద్యను పూర్తి చేసుకోకపోతే అతడు ఆ వయస్సుకు తగిన తరగతిలో తప్పక ప్రవేశం కల్పించాలి. అయితే వయోపరిమితికనుగుణంగా తరగతిలో ప్రవేశం పొందిన పిల్లలు తరగతిలోని ఇతర పిల్లలతో సమాన స్థాయిని పొందడానికి ప్రత్యేక శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది. ఇందుకు కాలపరిమితిని నిర్ధేశించాలి.
- సెక్షన్-16 ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేంత వరకు పాఠశాలలో చేరినా ఏ విద్యార్థిని కూడ ఒకే తరగతిలో నిలిపివేయడం గాని పాఠశాల నుంచి తొలగించడం గాని చేయరాదు.
- సెక్షన్-23 ప్రకారం ఉపాధ్యాయులుగా శిక్షణ పొందిన వారే పనిచేయడానికి అర్హులు.
- సెక్షన్-24 ప్రకారం ఉపాధ్యాయులు బడికి సకాలంలో హాజరుకావాలి. నిర్ణీత సమయంలో సిలబస్‌ను పూర్తి చేయాలి. పిల్లలు నేర్చుకునే సామర్థ్యాన్ని అంచనా వేయాలి. అదనపు తరగతులకు బోధన నిర్వహించాలి.
- సెక్షన్-29లో సూచించిన విధంగా ఉపాధ్యాయులు విద్యాప్రణాళికను పూర్తి చేయాలి. విద్యా విషయక సాధికార సంస్థ సిద్ధం చేసిన విద్యా ప్రణాళిక, మూల్యాంకన కార్యక్రమాలను రూపొందించేటపుడు కింది అంశాలను పరిగణలోకి తీసుకోవాలి.
  - రాజ్యాంగంలో పొందుపరచిన విలువలకు అనుగుణంగా ఉండాలి.
  - విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి వీలుగా ఉండాలి.
  - పిల్లల జ్ఞానాన్ని, సామర్థ్యాలను, నైపుణ్యాలు పెంపొందించాలి.
  - పిల్లల్లో శారీరక, మానసిక శక్తులను సంపూర్ణంగా అభివృద్ధి చేయాలి.
  - కృత్యాలు, పరిశోధన, అన్వేషణల ఆధారంగా విద్యార్థి స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇచ్చే శిశుకేంద్రీకృత పద్ధతిలో అభ్యసనం జరగాలి.
  - వీలైనంత మేరకు పిల్లల మాతృభాషా మాధ్యమం ద్వారానే విద్యాబోధన జరగాలి.
  - భయం లేకుండా విద్యార్థి స్వేచ్ఛగా తన అభిప్రాయాలను వ్యక్తీకరించగల వాతావరణాన్ని కల్పించాలి.
  - సమగ్రం, నిరంతరం అయిన మూల్యాంకన సాధనాల ద్వారా పిల్లల జ్ఞానం, అవగాహన, శక్తియుక్తుల వినియోగాన్ని అంచనా వేయాలి.
- నిర్ధారించిన విద్యా ప్రమాణాల సాధనకు అనుకూలంగా ప్రణాళిక రూపొందించుకోవాలి. దాని ప్రకారం బోధనభ్యసన సామాగ్రిని తయారు చేసుకొని వినియోగిస్తూ బోధనభ్యసన ప్రక్రియలను నిర్వహించాలి.

# పాఠశాల విద్యాశాఖ – తెలంగాణ ప్రభుత్వం
## ప్రాథమిక పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15
## సెప్టెంబర్ - 2014



### ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- 05.09.2014 రోజు **"గురుపూజోత్సవం"** (ఉపాధ్యాయ దినోత్సవం) నిర్వహించాలి.
- ఆగష్టు, సెప్టెంబర్ మాసాల్లో పూర్తయిన పాఠాల ఆధారంగా **'రెండవ నిర్మాణాత్మక మూల్యాంకనం'** ($FA_2$) ఫలితాలను C.C.E. రిజిష్టర్‌లో నమోదు చేయాలి.
- 23.09.2014 నుండి 04.10.2014 వరకు దసరా సెలవులు.
- 30.09.2014 నాటికి **'డైస్'** ఫారాలను పూర్తి చేసి మండల కేంద్రానికి సమర్పించాలి.
- 'విందాం–నేర్చుకుందాం' రేడియో కార్యక్రమాన్ని కాలనిర్ణయ పట్టిక ప్రకారం తరగతుల వారీగా వినిపించాలి.
- పిల్లలందరూ తమ అభ్యసన అనుభవాలు, ప్రతిస్పందనలతో డైరీ రాసేలా చూడాలి.
- ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులు తదుపరి వారానికి బోధనా ప్రణాళికను తదనుగుణంగా టి.ఎల్.ఎం. తయారు చేసుకోవాలి.
- 3వ వారంలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిపై చర్చించాలి–తదుపరి మాసానికి లక్ష్యాలను నిర్ధారించాలి.

**పనిదినాలు : 18 రోజులు**

### సెప్టెంబర్ - 2014 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | 9. ఈక, 10. దండ<br>11. గంట | 8. బావ బావ పన్నీరు<br>9. వచ్చే వచ్చే... | 7. సహకారం (8)<br>8. ఆరోగ్యమే మహాభాగ్యం (8) | 7. ఆణిముత్యాలు(పద్యాలు)<br>8. ఎలుక విందు (గేయకథ) | 8. మనసుంటే మార్గం ఉంది (లేఖ)<br>• సూక్ష్మబుద్ధి కథ |
| ఇంగ్లీష్ | **1. Ammu's School** | **3. Visit to Uncle's house** | **A Phone call** | **3. The Boy and The Catapult Hurt No Living Things Savings Birds** | **3. Together We Live We Shall Overcome The Three Little Rabbits** |
| గణితం | 9 కి మించని కూడికలు (13)<br>9 వరకు తీసివేతలు (10) | కూడికలు (10)<br>స్థానమార్పిడి కూడికలు (13) | కూడిక (7)<br>తీసివేత (9) | • ఎన్ని రెట్లు<br>• సమాన భాగాలు – సమానం సమూహాలు | • ఆవరణలు ప్రహరీలు –1<br>• మన చుట్టూ ఉన్న కోణాలు చూద్దాం<br>• ఆకారాలతో ఆటలు |
| పరిసరాల విజ్ఞానం | 7. మొక్కలు (20)<br>• మనచుట్టూ ఉన్న మొక్కలు • ఇంట్లో పెంచుకునే మొక్కలు • కూరగాయలు • పండ్లు | 8. మొక్కలు (10)<br>• పూలు, పండ్లు, కూరగాయలు • రకరకాల ఆకులు • మనం పండ్లను ఎలా తిందాం? | 4.మొక్కలు మరియు జంతువులు<br>10.మనభూమి | 5. మన చుట్టూ ఉండే మొక్కలు | 7. అడవులు – గిరిజనులు |
| వ్యాయామ–ఆరోగ్య విద్య | వామింగ్ అప్; మార్చింగ్; కెలస్థనిక్స్ | వామింగ్ అప్; మార్చింగ్; కెలస్థనిక్స్ | వామింగ్ అప్; కెలస్థనిక్స్; లయబద్ధమైన కృత్యాలు | వినోదపు క్రీడలు; జిమ్నాస్టిక్స్ | మార్చింగ్; వినోదపు క్రీడలు |
| | ఆహారం పోషక విలువలు | ఆహారం పోషక విలువలు | తలలో పేలు; చిన్న గాయాలు | జాగ్రత్తలు (చెవి, ముక్కు, కన్ను) | గజ్జి లక్షణాలు |
| కళలు–సాంస్కృతిక విద్య | చిత్రలేఖనం: గీతలతో బొమ్మలు<br>క్రాఫ్ట్: కొలాజ్ వర్క్<br>పప్పెట్రీ: తొడుగులు<br>సంగీతం: అభినయ గేయాలు<br>థియేటర్: మూకాభినయం | చిత్రలేఖనం: గీతలతో బొమ్మలు<br>క్రాఫ్ట్: ఒరిగామి (నెమలి), కొలాజ్ వర్క్<br>పప్పెట్రీ: తొడుగులు<br>సంగీతం: అభినయ గేయాలు<br>థియేటర్: మూకాభినయం | చిత్రలేఖనం: గీతలతో బొమ్మలు<br>క్రాఫ్ట్: కొలాజ్ వర్క్, కాగితపు పళ్లెం (గుడ్లగూబ)<br>పప్పెట్రీ: తొడుగులు<br>సంగీతం: జానపద/ అభినయ గేయాలు<br>థియేటర్: మూకాభినయం | చిత్రలేఖనం: గీతలతో & మట్టితో బొమ్మలు<br>క్రాఫ్ట్: కొలాజ్ వర్క్, కాగితపు పళ్లెం (పూలకుండి)<br>పప్పెట్రీ: తొడుగులు<br>సంగీతం: జానపద గేయాలు<br>థియేటర్: మూకాభినయం | చిత్రలేఖనం: గీతలతో & మట్టితో బొమ్మలు<br>క్రాఫ్ట్: కొలాజ్ వర్క్, పేపర్ కట్టింగ్ (పెన్‌స్టాండ్)<br>పప్పెట్రీ: తొడుగులు<br>సంగీతం: అభినయ/ జానపద గేయాలు<br>థియేటర్: మూకాభినయం |
| కంప్యూటర్ విద్య – పనివిద్య | | | 6. Turning on and off – ICT Tools<br>7. Input devices | 6. Turning on and off – ICT Tools<br>7. Input devices | 6. Turning on and off – ICT Tools<br>7. Input devices |
| | | | 4. సాంస్కృతిక వైవిధ్యం | 4. సాంస్కృతిక వైవిధ్యం | 4. సాంస్కృతిక వైవిధ్యం |
| విలువల విద్య–జీవన నైపుణ్యాలు | 5. మన పని మనమే చేసుకుందాం! | 5. దొరికిన పెన్ను | 5. నేనూ పనులు చేస్తా! | 5. బాధ్యత | 5. కర్తవ్యం |

### కంప్యూటర్ ఆధారిత అభ్యసనం (Computer Aided Learning - CAL)

పిల్లలు కంప్యూటర్ సహాయంతో వివిధ విషయాలను అభ్యసించే కార్యక్రమాన్ని 'కంప్యూటర్ ఆధారిత అభ్యసనం' అంటారు.

- పాఠశాలలోని 3-7 తరగతుల విద్యార్థులను ఉ.9 గం॥ నుండి 11 గం॥ల వరకు కనీసం తరగతికి వారానికి రెండు పీరియడ్లు వచ్చేటట్లుగా కాల నిర్ణయ పట్టికను రూపొందించుకోవాలి.
- పిల్లలు అభ్యసించడం కోసం రాజీవ్ విద్యామిషన్ (సర్వశిక్షాఅభియాన్) అవసరమయిన సి.డి.లు అందజేసింది. వాటిని వినియోగించుకోవాలి.
- కాలనిర్ణయ పట్టికలో ఏ తరగతి పిల్లలు ఏ సమయంలో కంప్యూటర్ ల్యాబ్‌లో పాల్గొనాలో స్పష్టంగా ప్రదర్శించాలి.

### ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- ఉపాధ్యాయులు వరుసగా 3 – 5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- అసైన్‌మెంట్‌లో భాగంగా విషయవారీగా, తరగతి వారీగా ప్రాజెక్టు పనులను పిల్లలతో చేయించాలి. ఈ మాసంలో విద్యార్థులకు పరిసరాలలో వాడుకలో ఉన్న ఒకటి లేదా రెండు **చేతి వృత్తుల** వారి వద్దకు వెళ్ళి వారి వృత్తులపై అవగాహన కల్పించాలి. వీరితో మాట్లాడించాలి.అందుకు సంబంధించిన జ్ఞానాన్ని అందజేయాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలుపరచాలి. సమీక్షించాలి.
- వారానికి ఒకసారి పిల్లలందరికీ మాస్‌డ్రిల్ నిర్వహించాలి.
- 1–3 తరగతుల్లో అదనపు అభ్యసనం కోసం స్నేహబాల కార్డులను పాఠ్యపుస్తక బోధనాభ్యసన ప్రక్రియల అనంతరం పిల్లలకు ఇచ్చి వాటిలోని కృత్యాలను నిర్వహింపజేయాలి. తద్వారా విద్యాప్రమాణాలను సాధింపజేయాలి.
- **"బాలికా చేతన"** కార్యక్రమాన్ని బాలికా సంఘాల ఆధ్వర్యంలో **బాలికల విద్య, ఆరోగ్యం, సాధికారత** అంశాలపై చర్చింపజేయాలి. మాట్లాడించాలి.
- గ్రంథాలయ పుస్తకాలను రీడింగ్ పీరియడ్‌లో పిల్లలతో చదివించాలి. చదివిన పుస్తకాలపై దాని ప్రతిస్పందనలను నోటుబుక్స్‌లో రాయాలి.

### విందాం నేర్చుకుందాం - రేడియో కార్యక్రమాలు

- RTE - 2009 విద్యా హక్కు చట్టం ద్వారా 6-14 సంవత్సరాల బాలబాలికలందరూ నాణ్యమైన విద్యను పొందే హక్కును కల్గియున్నారు. NCF-2005, APSCF-2011లలోని మౌళిక సూత్రాలు, సిఫారసుల ఆధారంగా మన రాష్ట్ర ప్రభుత్వం (SCERT) విద్యార్థి సమగ్రాభివృద్ధికి తోడ్పడే పాఠ్యప్రణాళికలను రూపొందించడం జరిగింది. విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందడానికి దోహదపడే సాధనాలలో రేడియో పాఠాలు కూడా ప్రముఖపాత్ర వహిస్తున్నాయి.

జూలై నెల నుండి 3-5 తరగతుల పిల్లలకు ప్రతి సోమవారం నుండి గురువారం వరకు పరస్పర చర్చా రేడియో కార్యక్రమాలను (IRI) ప్రసారం చేయడం జరుగుతుంది. అదే విధంగా 1-2 తరగతి పిల్లలకు "లర్నింగ్ ఇంగ్లీష్ ఈజ్ ఫన్" కార్యక్రమాలు ప్రసారం చేయడం జరుగుతుంది.

#### ఈ విద్యా సంవత్సరంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో రేడియో పాఠాల ప్రసార వివరాలు

| క్ర.సం. | ప్రసార సమయం | తరగతులు | ప్రసారం చేసే రోజులు | మాధ్యమం |
|---|---|---|---|---|
| 1. | ఉ॥గం॥ 11-15 నుండి 11.45 ని॥ల వరకు | 1,2 మరియు 3,4,5 | సోమ, మంగళ, బుధ, గురువారం | తెలుగు IRI |
| 2. | ఉ॥గం॥ 11-15 నుండి గం॥11.45 ని॥ల వరకు | ఉపాధ్యాయులకు | శుక్రవారం | తెలుగు |
| 3. | ఉ॥గం॥ 10-45 నుండి | 4,5 తరగతులకు | మంగళ, బుధ వారం | IRI ఉర్దూ |

# పాఠశాల విద్యాశాఖ – తెలంగాణ ప్రభుత్వం

## ప్రాథమిక పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15

## అక్టోబర్ - 2014

### ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- 02.10.2014రోజు **"మహాత్మాగాంధీ మరియు లాల్‌బహదూర్ శాస్త్రి"**ల జయంతి సందర్భంగా పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించాలి.
- 06.10.2014 నుండి 13.10.2014 వరకు సంగ్రహణాత్మక మూల్యాంకన ($SA_1$) నిర్వహించాలి.
- 18.10.2014 వరకు మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకన ($SA_1$) ప్రగతి వివరాలు CCE రిజిష్టర్‌లో, పిల్లల ప్రగతి పత్రంలో నమోదు చేయాలి.
- ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులు తదుపరి వారానికి బోధనా ప్రణాళికను తదనుగుణంగా టి.ఎల్.ఎం. తయారు చేసుకోవాలి.
- 3వ వారంలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలి. పిల్లల ప్రగతిపై చర్చించాలి. తదుపరి మాసానికి లక్ష్యాలను నిర్ధారించాలి.
- ఉపాధ్యాయులు వరుసగా 3 – 5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- అసైన్‌మెంట్‌లో భాగంగా విషయవారీగా, తరగతి వారీగా ప్రాజెక్టు పనులను పిల్లలతో చేయించాలి.



## పనిదినాలు : 21 రోజులు

## అక్టోబర్ - 2014 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | 12. ఆట 13. మంచం<br>14. ఊయల | 10. గువ్వకు ముక్కెర<br>11. ముత్యాల చెమ్మచెక్క | 9. మన పండుగలు (8)<br>• కాకుల లెక్క (1) | • తెలుగు సంవత్సరాలు (వ్యాసం) | 9. సీతాకోకచిలుకలు (గేయకథ)<br>• ఎండ (గేయం) 10. నీడ ఖరీదు (కథ) |
| ఇంగ్లీష్ | 1. Ammu and Her Friend at Her School | 1. Snoopy Comes to School | The Mouse and the pencil | 4. The Unlucky Face Superstitions | 4. A Big Surprise |
| గణితం | 10 నుండి 20 వరకు సంఖ్యలు (13) | తీసివేతలు (6)<br>స్థానమార్పిడి తీసివేతలు (7) | కూడిక, తీసివేతల ఉపయోగం (7)<br>గుణకారం (2) | • సమానభాగాలు–సమాన సమూహాలు | • ఆవరణలు–ప్రహారీలు–2<br>• మ్యాపులు–మార్గాలు |
| పరిసరాల విజ్ఞానం | 8. మన ఆహారం (10)<br>• రోజూ తినే ఆహారం<br>• నాకు ఇష్టమైన ఆహారం | 9. మన ఆహారం (10)<br>• ప్రత్యేక సందర్భాలలో తినే ఆహారం<br>• మధ్యాహ్న భోజనం | 5. మనఆహారం<br>12. మానవుని జీవన క్రమంలో వచ్చిన మార్పులు | 6. దారి తెలుసుకుందామా? | 8. నది–జీవన విధానం |
| వ్యాయామ– ఆరోగ్య విద్య | జిమ్నాస్టిక్స్; మార్చింగ్; వినోదపు క్రీడలు | మార్చింగ్; అనుకరణ ప్రక్రియలు; కెలస్థనిక్స్ | కెలస్థనిక్స్; మార్చింగ్, జిమ్నాస్టిక్స్ | వినోదపు క్రీడలు; జిమ్నాస్టిక్స్ | మార్చింగ్; వినోదపు క్రీడలు |
| | ఆహారం పోషక విలువలు | ఆహారం పోషక విలువలు | చిన్న గాయాలు | పళ్ళు, గొంతు జాగ్రత్తలు | జ్వరం |
| కళలు– సాంస్కృతిక విద్య | చిత్రలేఖనం: గీతలతో బొమ్మలు, మట్టితో బొమ్మలు<br>క్రాఫ్ట్: ఒరిగామి (పువ్వు), కొలాజ్ వర్క్<br>పప్పెట్రీ: తొడుగులు<br>సంగీతం: జానపద గేయాలు<br>థియేటర్: రోల్ ప్లే | చిత్రలేఖనం: గీతలతో బొమ్మలు, మట్టితో బొమ్మలు<br>క్రాఫ్ట్: కొలాజ్ వర్క్, కాగితపు పళ్లెం (గడియారం)<br>పప్పెట్రీ: తొడుగులు<br>సంగీతం: జానపద గేయాలు<br>థియేటర్: రోల్ ప్లే | చిత్రలేఖనం: గీతలతో బొమ్మలు, మట్టితో బొమ్మలు<br>క్రాఫ్ట్: కొలాజ్ వర్క్, పేపర్ కట్టింగ్ (కుర్చీ)<br>పప్పెట్రీ: స్టిక్ పప్పెట్లు<br>సంగీతం: జానపద గేయాలు<br>థియేటర్: రోల్ ప్లే | చిత్రలేఖనం: గీతలతో బొమ్మలు<br>క్రాఫ్ట్: కొలాజ్ వర్క్,కాగితపు పళ్లెం (పూలకుండి)<br>పప్పెట్రీ: స్టిక్ పప్పెట్లు<br>సంగీతం: జానపద గేయాలు<br>థియేటర్: రోల్ ప్లే | చిత్రలేఖనం: గీతలతో బొమ్మలు<br>క్రాఫ్ట్: కొలాజ్ వర్క్, పేపర్ కట్టింగ్ (పెన్‌స్టాండ్)<br>పప్పెట్రీ: తొడుగులు<br>సంగీతం: జానపద గేయాలు<br>థియేటర్: రోల్ ప్లే |
| కంప్యూటర్ విద్య – పనివిద్య | | | 8. System unit<br>9. Output device | 8. System unit<br>9. Output device | 8. System unit<br>9. Output device |
| | | | 5. సామాజిక అంశాలపై అవగాహన–స్పందన | 5. సామాజిక అంశాలపై అవగాహన–స్పందన | 5. సామాజిక అంశాలపై అవగాహన–స్పందన |
| విలువల విద్య– జీవన నైపుణ్యాలు | 6. ముందుచూపు | 6. పొదుపు | 6. నీటి విలువ | 6. ఆహారం వృథా చేయం | 6. విద్యుత్ పొదుపు |

### విద్యాహక్కు చట్టం -2009 : CCE - ఆవశ్యకత - అమలు

**మూల్యాంకనం అంటే ఏమిటి?**

- మూల్యాంకనం అంటే నిర్ణయించడం లేదా నిర్ణయాలు గైకొనడం. లేదా నిర్ణయానికి రావడం అని భావిస్తుంటాం.

**మదింపు అంటే ఏమిటి?**

- మూల్యాంకనం కంటే ముందు జరిగే ప్రక్రియ లేదా కార్యకలాపాలుగా భావించవచ్చు. మదింపు సరిగా ఉంటేనే మూల్యాంకనం శాస్త్రీయంగా ఉంటుంది.

**నిరంతర సమగ్ర మూల్యాంకనం :**

- విద్యా ప్రణాళిక బోధనాభ్యసన ప్రక్రియలకు ఎంత ప్రాధాన్యతనిస్తుందో పిల్లల ప్రగతిని సమగ్రంగా పరిశీలించడానికి కూడా అంతే ప్రాధాన్యతనిస్తుంది.
- పాఠశాలలో నిర్వహించే మూల్యాంకనం పిల్లల జ్ఞాన నిర్మాణ సామర్థ్యంతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని కూడా పరిశీలించేదిగా ఉండాలి. ఇది పాఠ్య, సహపాఠ్యాంశాలు రెండింటికీ విభేదాన్ని చూపకుండా రెండింటినీ సమిష్టిగా పరిశీలించేదిగా ఉన్నట్లయితే దానిని నిరంతరం మరియు సమగ్రమైన మూల్యాంకనంగా భావించవచ్చు.

**నిర్మాణాత్మక (ఫార్మేటివ్) మూల్యాంకనం**

- పరీక్షల ద్వారా కాకుండా పిల్లల్ని భయరహిత వాతావరణంలో అంచనా వేసే విధానం, పిల్లలు నేర్చుకునే సమయంలో, అభ్యాసం చేస్తున్న సమయంలో పరిశీలించడం ద్వారా, ప్రశ్నించడం ద్వారా, చర్చించడం ద్వారా, పిల్లల పనులు, ప్రదర్శనలు మొదలగు వాటి ద్వారా ఎప్పటికప్పుడు పిల్లల ప్రగతిని అంచనా వేస్తూ వారి అభివృద్ధికి తోడ్పడే మూల్యాంకనాన్ని నిర్మాణాత్మక (ఫార్మేటివ్) మూల్యాంకనంగా భావించవచ్చు.

**సంగ్రహణాత్మక (సమ్మేటివ్) మూల్యాంకనం**

- నిర్దిష్ట కాలంలో నిర్ధారించిన అంశాలు/ సామర్థ్యాలను ఎంతమంది పిల్లలు సాధించగలిగారో తెలుసుకోడానికి లేదా నిర్ధారించిన సామర్థ్యాలను ఒక విద్యార్థి ఎంత మేరకు సాధించగలిగాడో తెలుసుకోవడానికి జరిపే మూల్యాంకనం. సాధారణంగా మౌఖిక లేదా రాత పరీక్షల రూపంలో ప్రణాళికాబద్ధంగా దీన్ని నిర్వహిస్తారు.

**పిల్లల సర్వతోముఖాభివృద్ధి - పాఠ్యవిషయాలు ప్రాథమిక స్థాయి**

1. ప్రథమ భాష (మాతృభాష) 2. గణితం 3. పరిసరాల విజ్ఞానం 4. ఆంగ్లం 5. కళలు-సాంస్కృతికవిద్య
6. పని-కంప్యూటర్ విద్య 7. విలువలవిద్య- జీవననైపుణ్యాలు 8. ఆరోగ్య, వ్యాయామవిద్య

**ఎలిమెంటరీ విద్య**

1. ప్రథమభాష (మాతృభాష) 2. గణితం 3. ద్వితీయభాష 4. ఆంగ్లం 5. విజ్ఞానశాస్త్రం
6. సాంఘికశాస్త్రం 7. ఆరోగ్య వ్యాయామ విద్య 8. కళలు, సాంస్కృతికవిద్య 9. పని, కంప్యూటర్ విద్య
10. విలువలవిద్య - జీవననైపుణ్యాలు

**వేటిని మూల్యాంకనం చేయాలి :** విషయాల వారిగా నిర్దేశించుకున్న విద్యా ప్రమాణాలను సాధించేటట్లుగా (Achievement of Academic Standards) మూల్యాంకనం చేయాలి.

**ఎప్పుడెప్పుడు మూల్యాంకనం చేయాలి :** ప్రారంభ పరీక్ష జూన్ నెలలో నిర్వహించాలి. పిల్లల స్థాయిని గుర్తించి తగిన చర్యలు చేపట్టాలి.

| నిర్మాణాత్మక మూల్యాంకనం | | |
|---|---|---|
| జూలై | - | $FA_1$ |
| ఆగష్టు | - | $FA_2$ |
| నవంబర్ | - | $FA_3$ |
| ఫిబ్రవరి | - | $FA_4$ |

| సంగ్రహణాత్మక మూల్యాంకనం | | |
|---|---|---|
| సెప్టెంబర్/ అక్టోబర్ | - | $SA_1$ |
| డిసెంబర్/ జనవరి | - | $SA_2$ |
| మార్చి/ ఏప్రిల్ | - | $SA_3$ |

**సాధనాలు :** (1) పిల్లల భాగస్వామ్యం, వారి ప్రతిస్పందనలు (పుస్తక సమీక్ష / గణిత సమస్యలు రాయడం / ప్రయోగ అధ్యయనం, (2) పిల్లలు రాసిన అంశాలు, (3) ప్రాజెక్టుపనులు, (4) లఘుపరీక్ష

**ఆధారాలు :** ఉపాధ్యాయుని వార్షిక ప్రణాళిక, పాఠ్యప్రణాళిక, పిల్లల నోటు పుస్తకాలు, పోర్ట్‌ఫోలియోలు, అనెగ్డోట్స్, ప్రాజెక్టు రిపోర్టులు, జట్టులో చేసిన కృత్యపత్రాలు, ప్రయోగరిపోర్టులు, జవాబుపత్రాలు, పాఠ్యపుస్తకాలు మొదలగునవి.

### ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- వారానికి ఒకసారి పిల్లలతో మాస్‌డ్రిల్ చేయించాలి.
- విందాం–నేర్చుకొందాం రేడియో కార్యక్రమాన్ని కాలనిర్ణయ పట్టిక ప్రకారం తరగతులవారిగా వినిపించాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలుపరచాలి. సమీక్షించాలి.
- ఒకటి, రెండు, మూడు తరగతుల్లో అదనపు అభ్యసనం కోసం స్నేహబాల కార్డులను పాఠ్యపుస్తక బోధనభ్యసన ప్రక్రియల అనంతరం పిల్లలకు ఇచ్చి వాటిలోని కృత్యాలను నిర్వహింపజేయాలి. తద్వారా విద్యాప్రమాణాలను సాధింపజేయాలి.
- ఉపాధ్యాయులందరూ **పాఠశాల కాంప్లెక్స్** సమావేశానికి హాజరుకావాలి.
- 21.10.2014న **"S.M.C"** సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిని ప్రదర్శించాలి. పిల్లల హాజరు (అనుపస్థితి, డ్రాపవుట్), మధ్యాహ్న భోజనం అమలు, పాఠశాల నిధుల వినియోగం గురించి చర్చించాలి.

# పాఠశాల విద్యాశాఖ – తెలంగాణ ప్రభుత్వం
## ప్రాథమిక పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15
## నవంబర్ - 2014



### ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- 11-11-2014 రోజున **"మౌలాన అబుల్ కలాం"** జన్మదినోత్సవాన్ని **'జాతీయ విద్యా దినోత్సవం'**గా నిర్వహించాలి. ఈ సందర్భంగా పిల్లలకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, గ్రామంలో ర్యాలీలు మొదలగునవి నిర్వహించి **అక్షరాస్యత** యొక్క ప్రాముఖ్యతను గుర్తించేలా చేయాలి.
- 14.11.2014 **'బాలల దినోత్సవం'** సందర్భంగా పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు. ప్రతిభాపాఠవ పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వాలి.
- 14.11.2014 నుండి 21.11.2014 వరకు పఠనోత్సవ కార్యక్రమం నిర్వహించాలి.
- 19.11.2014న **'జాతీయ సమైక్యతా దినోత్సవం'** నిర్వహించాలి.
- పిల్లలందరూ తమ అభ్యసన అనుభవాలు, ప్రతిస్పందనలతో డైరీ రాసేలా చూడాలి.
- ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులు తదుపరి వారానికి బోధనా ప్రణాళికను తదనుగుణంగా టి.ఎల్.ఎం. తయారు చేసుకోవాలి. పాఠశాల కాంప్లెక్స్‌లలో సమావేశానికి హాజరై తెలుగు, గణిత, భాషోత్సవం, పఠనోత్సవం, అభ్యసనా సామగ్రి మేళాలను నిర్వహించాలి. పిల్లలు పాల్గొనేలా చూడాలి.
- నెలకు నిర్ధారించిన ప్రాజెక్టు పనులను పిల్లలతో చేయించాలి. ఈ నెలలో విద్యార్థులను పరిసరాలలో గల **బ్యాంకు, పోస్టాఫీస్** మరేదైనా ప్రభుత్వ ఆఫీసుకు తీసుకెళ్ళాలి. అవగాహన కల్పించాలి.

## పనిదినాలు : 23 రోజులు

## నవంబర్ - 2014 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | 15. కాకరకాయ 16. కిరీటం<br>17. ఆకుకూరలు 18. ఇటుక | 12. సబ్బు 13. రత్తయ్య-జగ్గయ్య<br>14. రింగు రింగు బిళ్ళ | 10. మా ఆటలు (8)<br>• వింతలోకం (1)<br>11. లడ్డూ బాధ (8) | 9. చిలుక సందేశం (గేయం)<br>• చిన్ని కృష్ణుడు (కథ)<br>10. రైతు తెలివి (కథ) 13.ఉగాది | 11. ప్రయత్నిస్తే (కథనం)<br>12. సంక్రాంతి (వ్యాసం)<br>• క్రిస్మస్ |
| ఇంగ్లీష్ | 1. Things I Do | 1. Rain - Rain | The Mouse and the pencil<br>Swamy and the magic beans | Superstitions Around the World<br>Unit – 5 Fudi's Desert Journey<br>Part I & II | Five Friendly Farmers Our School<br>Garden Unit – 5<br>The Food We Eat |
| గణితం | తీసివేత (సంఖ్యలు 10 నుండి 20 వరకు)<br>సున్న (0) భావన | గుణకారం | భాగహారం,<br>గుణిజాలు-కారణాంకాలు,<br>సరిసంఖ్యలు-బేసిసంఖ్యలు | • ఇది ఎంత పొడవు ఉంది?<br>• దీని బరువెంత?<br>• ఏ పాత్రలో ఎంతపడుతుంది? | • మ్యాపులు-మార్గాలు<br>• ఇది ఎంత బరువు ఉంటుంది?<br>• మరికొన్ని ఎక్కువ లీటర్లు |
| పరిసరాల విజ్ఞానం | 9. దుస్తులు (10)<br>• రోజు వేసుకునే దుస్తులు<br>• ప్రత్యేక సందర్భాల్లో వేసుకునే దుస్తులు<br>• నాకిష్టమైన దుస్తులు<br>10. నివాసాలు (10)<br>• ఇంటిలోని సౌకర్యాలు<br>• చుట్టుపక్కల ఇళ్ళు | 10. దుస్తులు (10)<br>• నా బట్టల్ని నేను ఉతుక్కుంటాను<br>• నా గుండీలు నేనే కుట్టుకుంటాను.<br>11. నివాసాలు (10)<br>• పరిశుభ్రత • ఇంట్లో ఉండే జంతువులు | 6. మన నివాసం (6.1-6.2)<br>11. మనరాష్ట్రం-ఉనికి (11.1-11.4) | 7. ప్రభుత్వ సంస్థలు | 9. వాతావరణం – గాలి<br>10. సూర్యుడు-గ్రహాలు |
| వ్యాయామ-ఆరోగ్య విద్య | జిమ్నాస్టిక్స్; మార్చింగ్; వినోదపు క్రీడలు | మార్చింగ్; అనుకరణ ప్రక్రియలు; వినోదపు క్రీడలు | మార్చింగ్; వినోదపు క్రీడలు; జిమ్నాస్టిక్స్ | జిమ్నాస్టిక్స్; కంబాటివ్స్ | జిమ్నాస్టిక్స్; కొన్ని బంతి ఆటలు |
| | నీరు | పాఠశాలలో నీటి వనరులు | పరిసరాలు | చర్మం, దుస్తులు | జ్వరం |
| కళలు-సాంస్కృతిక విద్య | చిత్రలేఖనం: అంచెల బొమ్మలు<br>క్రాఫ్ట్: కాగితపు పళ్ళెం (కుందేలు)<br>పప్పెట్రీ: స్టిక్ పప్పెట్లు<br>సంగీతం: జానపద గేయాలు<br>థియేటర్: స్కిట్స్ | చిత్రలేఖనం: అంచెల బొమ్మలు<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (నత్త)<br>పప్పెట్రీ: స్టిక్ పప్పెట్లు<br>సంగీతం: జానపద గేయాలు<br>థియేటర్: స్కిట్స్ | చిత్రలేఖనం: అంచెల బొమ్మలు<br>క్రాఫ్ట్: పేపర్ (బుట్ట)<br>పప్పెట్రీ: స్టిక్ పప్పెట్లు<br>సంగీతం: జానపద/ సినిమా గేయాలు<br>థియేటర్: స్కిట్స్ | చిత్రలేఖనం: అంచెల బొమ్మలు<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (సింహం)<br>పప్పెట్రీ: స్టిక్ పప్పెట్లు<br>సంగీతం: జానపద గేయాలు/సినిమా పాటలు<br>థియేటర్: స్కిట్స్ | చిత్రలేఖనం: అంచెల బొమ్మలు<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (విమానం)<br>పప్పెట్రీ: స్టిక్ పప్పెట్లు<br>సంగీతం: జానపద గేయాలు/ సినిమా పాటలు<br>థియేటర్: స్కిట్స్ |
| కంప్యూటర్ విద్య - పనివిద్య | | | 10. Care and protection<br>11. Memory and storage | 10. Care and protection<br>11. Memory and storage | 10. Care and protection<br>11. Memory and storage |
| | | | 6. సమాచారం-డాక్యుమెంటేషన్ | 6. సమాచారం-డాక్యుమెంటేషన్ | 6. సమాచారం-డాక్యుమెంటేషన్ |
| విలువల విద్య - జీవన నైపుణ్యాలు | 7. ఆరోగ్యమే మహాభాగ్యం | 7. దంతాల పరిశుభ్రత | 7. వ్యక్తిగత పరిశుభ్రత | 7. మన చేతుల్ల మన ఆరోగ్యం | 7. మన బాధ్యత |

### పాఠశాల యాజమాన్య కమిటీలు (SMC - School Management Committee)

విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీలను ఏర్పాటుచేశారు. ఆవాసప్రాంతంలో ఉన్న బడిఈడు పిల్లలందరూ పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను పొందేందుకు పాఠశాల యాజమాన్య కమిటీ ఎంతగానో తోడ్పడుతుంది. పాఠశాల నిర్వహణలోనూ, వనరుల కల్పనలోనూ పాఠశాలకు సహకరించడం ద్వారా పాఠశాల యాజమాన్య కమిటీలు పాఠశాలల ప్రగతికి ఎంతగానో తోడ్పడతాయి. పాఠశాల యాజమాన్య కమిటీ ప్రాధాన్యతాంశాలు.

- ప్రతి రెండు నెలలకొకసారి సమావేశమై పాఠశాల పనితీరును సమీక్షించి విద్యాకార్యక్రమాల అమలుకు తగు సూచనలు చేయడం.
- పిల్లల గైర్హాజరును (డ్రాప్ అవుట్/ అనుపస్థితి) తగ్గించేందుకు తగిన చర్యలు చేపట్టడం.
- పాఠశాలకు రాని పిల్లల తల్లిదండ్రులతో సంప్రదించి వారు ప్రతిరోజు సరిగా హాజరయ్యేలా చూడడం.
- ఉపాధ్యాయుల హాజరు, పనితీరును సమీక్షించి గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులకు సహకరించడం.
- పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించడం.
- పాఠశాల వార్షిక ఆదాయం స్కూలు గ్రాంటులు, ఖర్చుల వివరాలను సమీక్షించడం.
- పాఠశాలకు వచ్చిన నిధుల సద్వినియోగానికి అవసరమైన తీర్మానాలు చేయడం.
- చార్టెడ్ అకౌంటెంట్/ లోకల్ ఫండ్ అడిటర్/ సహకార శాఖ అడిటర్ ద్వారా పాఠశాల ఖాతాలను ఆడిట్ చేయించడం.
- అవసరమైన సందర్భాలలో విద్యావాలంటీర్లను ఎంపిక చేసి నియమించడం.
- పిల్లల ప్రగతిని సమీక్షించడం, అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించడానికి ఉపాధ్యాయులకు సహకరించడం.

పాఠశాల పురోగతికి సమాజ భాగస్వామ్యం అవసరం. సామాజిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలంటే పాఠశాల సమాజంతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకోవాలి. ఇందులో పాఠశాల యాజమాన్య కమిటీలు బడికి సమాజానికి మధ్య వారధిగా నిలుస్తాయి.

సమావేశ నిర్వహణ మాసాలు: జూన్, జూలై, ఆగష్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు, డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్

### పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశంలో చర్చనీయాంశాలు

- విద్యార్థుల సామర్థ్యాల ప్రదర్శన
- ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు (డ్రాప్ అవుట్/ అనుపస్థితి)
- మధ్యాహ్న భోజన పథకం/ పాఠశాల ఆరోగ్య / నియత విద్య అమలు
- పాఠశాల నిధుల వినియోగం

### ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- నెలకు నిర్ధారించిన ప్రాజెక్టు పనులను పిల్లలతో చేయించాలి. గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలుపరచాలి. సమీక్షించాలి.
- వారానికి ఒకసారి పిల్లలందరిచే మాస్‌డ్రిల్ చేయించాలి.
- 1, 2, 3 తరగతుల్లో అదనపు అభ్యసనం కోసం స్నేహబాలకార్డులను పాఠ్యపుస్తక బోధనాభ్యసన ప్రక్రియల అనంతరం పిల్లలకు ఇచ్చి వాటిలోని కృత్యాలను నిర్వహింప చేయాలి. తద్వారా విద్యాప్రమాణాలను సాధింపజేయాలి.
- మొదటి వారంలో అక్టోబరు మాసం వరకు నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకన ఫలితాలను పిల్లల ప్రగతి పత్రాలలో నమోదుచేసి తల్లిదండ్రులకు పంపాలి.
- **"బాలికా చేతన"** కార్యక్రమంలో భాగంగా బాలికలకు **'క్విజ్'** నిర్వహించాలి.

www.apteachers.in

# పాఠశాల విద్యాశాఖ - తెలంగాణ ప్రభుత్వం

## ప్రాథమిక పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15

## డిసెంబర్ - 2014

### ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- నవంబర్, డిసెంబర్ మాసాల్లో పూర్తయిన పాఠాల ఆధారంగా మూడవ నిర్మాణాత్మక మూల్యాంకనం ($FA_3$) ఫలితాలను CCE రిజిష్టర్‌లో నమోదు చేయాలి.
- పిల్లలందరూ తమ అభ్యసన అనుభవాలు, ప్రతిస్పందనలతో డైరీ రాసేలా చూడాలి.
- 24.12.2014 నుండి 02.01.2015 వరకు **మిషనరి పాఠశాలలకు సెలవులు.**
- ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులు తదుపరి వారానికి బోధనా ప్రణాళికను తదనుగుణంగా టి.ఎల్.ఎం. తయారు చేసుకోవాలి.
- 3వ వారంలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతిపై చర్చించాలి. తదుపరి మాసానికి లక్ష్యాలను నిర్దేశించాలి.
- 30.12.2014న **"SMC"** సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిని ప్రదర్శించాలి. పిల్లల హాజరు మధ్యాహ్న భోజనం అమలు, పాఠశాల నిధుల వినియోగం గురించి చర్చించాలి.
- 31.12.2014న పిల్లల ప్రగతి పత్రాల పంపిణీ చేయాలి.



## పనిదినాలు : 25/19 రోజులు

## డిసెంబర్ - 2014 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | 19. ఎలుక-ఏనుగు 20. ఔటు<br>21. చందమామరావే<br>22. కోతిబావ | 15. జెండా పండుగ<br>16. కుందేలు తెలివి<br>17. కోడి పిల్ల | 12. గాలిపటం (10)<br>13. కోతి-పెన్సిల్ (10) | 11. మారిన అలవాటు (కథనం)<br>12. ఎవరుబాధ్యులు (సంభాషణ)<br>13. చక్రాలకుర్చీ (కథనం) | 13. రామన్న కథ (కథనం)<br>14. మీ ప్రియనేస్తాన్ని (ఆత్మకథ) |
| ఇంగ్లీష్ | At the Zoo | Here is Your Coin | Swamy and the Magic Bears<br>Mary and the three bears | Travelling Unit – 6<br>The Colourless Tiger | Junk Food, Junk Food-Go way…<br>The Colourful Sweets Unit-6<br>The Witty Nasruddin |
| గణితం | 20 నుండి 100 వరకు<br>సంఖ్యలు (24) | భాగహారం (8)<br>పొడవు (8), బరువు (8) | భాగహారం (12)<br>కొలతలు (11) | • ఏ పాత్రలో ఎంత పడుతుంది?<br>• టిక్ టిక్ అంటూ నడుస్తున్న గడియారం<br>• సమానభాగాలుగా విభజిద్దాం | • కాలం<br>• భిన్నాలు |
| పరిసరాల విజ్ఞానం | 11. నీరు<br>• నీటిని ఎందుకు ఉపయోగిస్తాం.<br>• నీటిని నిలువచేసే పాత్రలు | 12. నీరు (10)<br>• నీరు ఎక్కడి నుండి తెచ్చుకుంటారు?<br>• పాఠశాల-నీటి వనరులు<br>• నీటిని నిలువజేసే పద్ధతులు. | 8. నీరు | 13. ఇళ్ళు - నిర్మాణం - పారిశుద్ధ్యం | 11. భద్రతా చర్యలు<br>12. చారిత్రక కట్టడాలు - చంద్రగిరికోట |
| వ్యాయామ-ఆరోగ్య విద్య | మార్చింగ్; వినోదపు క్రీడలు; జిమ్నాస్టిక్స్ | వామింగ్ అప్; మార్చింగ్; జిమ్నాస్టిక్స్; వినోదపు క్రీడలు | యోగా; జిమ్నాస్టిక్స్; వినోదపు క్రీడలు | కంబాటివ్స్; యోగా; వినోదపు క్రీడలు | జిమ్నాస్టిక్స్; యోగా; కొన్ని బంతి ఆటలు |
| | ఆరోగ్య అలవాట్లు, వ్యాధుల అవగాహన | ఆరోగ్య అలవాట్లు, వ్యాధుల అవగాహన | పరిసరాలు | గోళ్ళు, చెప్పులు | ముక్కు బెదరడం కారణాలు |
| కళలు-సాంస్కృతిక విద్య | చిత్రలేఖనం: అంచెల బొమ్మలు<br>క్రాఫ్ట్: ఒరిగామి (గుడ్లగూబ)<br>పప్పెట్రీ: స్టిక్ పప్పెట్స్<br>సంగీతం: సినిమా పాటలు<br>థియేటర్: నాటిక, నాటకం | చిత్రలేఖనం: అంచెల బొమ్మలు<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (టేబుల్)<br>పప్పెట్రీ: స్టిక్ పప్పెట్స్<br>సంగీతం: సినిమా పాటలు<br>థియేటర్: నాటిక, నాటకం | చిత్రలేఖనం: అంచెల బొమ్మలు<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (బుట్ట)<br>పప్పెట్రీ: స్టిక్ పప్పెట్స్<br>సంగీతం: సినిమా పాటలు<br>థియేటర్: నాటిక, నాటకం | చిత్రలేఖనం: అంచెల బొమ్మలు<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (సింహం)<br>పప్పెట్రీ: ఫింగర్ పప్పెట్స్<br>సంగీతం: సినిమా పాటలు<br>థియేటర్: నాటిక, నాటకం | చిత్రలేఖనం: అంచెల బొమ్మలు<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (విమానం)<br>పప్పెట్రీ: స్టిక్ పప్పెట్స్<br>సంగీతం: సినిమా పాటలు<br>థియేటర్: నాటిక, నాటకం |
| కంప్యూటర్ విద్య - పనివిద్య | | | 12. Software and applications<br>13. Impact and trends on society | 12. Software and applications<br>13. Impact and trends on society | 12. Software and applications<br>13. Impact and trends on society |
| | | | 7. వస్తువులు-నమూనాల తయారీ | 7. వస్తువులు-నమూనాల తయారీ | 7. వస్తువులు-నమూనాల తయారీ |
| విలువల విద్య - జీవన నైపుణ్యాలు | 8. మన పండుగలు<br>9. చెట్లను పెంచుదాం | 8. వేషధారణ<br>9. చెట్లు మన నేస్తాలు! | 8. పెద్దలను గౌరవించడం<br>9. చెత్తబుట్ట వాడడం | 8. శ్రవణ కుమారుడు<br>9. పెరటితోట పెంచుదాం | 8. గురువు<br>9. ప్లాస్టిక్ వద్దు! |

### స్కూల్ కాంప్లెక్సు సమావేశాలు - నిర్వహణ

పాఠశాల విద్యాశాఖలో ఉపాధ్యాయుల వృత్తి సామర్థ్యాలు పెంపొందింపజేయడానికి, పాఠశాలల్లో గుణాత్మక విద్యను అందించడానికి వీలుగా ఉపయోగపడే వనరులు కేంద్రంగా అనుభవాల పంపిణీ వేదికగా స్కూల్ కాంప్లెక్స్‌లను మన రాష్ట్రంలో ఏర్పాటు చేశారు. సుమారు 10 పాఠశాలలకు కేంద్రంగా స్కూల్ కాంప్లెక్సును ఏర్పాటు చేశారు. స్కూల్ కాంప్లెక్స్ కేంద్రంగా ఉన్న పాఠశాలలను 'లీడ్ స్కూల్' అంటాం. ఇది ఉన్నత పాఠశాల / ప్రాథమికోన్నత పాఠశాల అయి ఉంటుంది. ఈ లీడ్ స్కూలు తన పరిధిలోని 10 పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడానికీ, ఆయా పాఠశాలల్లో ఉన్న భౌతిక, మానవ వనరులు సద్వినియోగం అయ్యేలా బాధ్యత వహిస్తుంది.

స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తన కాంప్లెక్సులో ప్రాథమిక ఉపాధ్యాయుల మాసవారీ సమావేశాలు నిర్వహించడంతో పాటు, ప్రాథమికోన్నత స్థాయికి సబ్జెక్టు సమావేశాలు నిర్వహిస్తారు. అట్లే తన పరిధిలోని పాఠశాలలను నెలకొకసారి మానిటరింగ్ చేస్తారు. దీని ఆధారంగా స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయుల వారీగా ప్రగతి సమీక్షలు నిర్వహిస్తారు. అట్లే ఉపాధ్యాయుల్లో పఠన సంస్కృతి పెంపొందేలా ఉపాధ్యాయ రిఫరెన్సు పుస్తకాలపైనా, విద్యావిషయక పుస్తకాలపై సమావేశంలో పుస్తకసమీక్ష చేపడ్తారు. అట్లే ప్రదర్శన పాఠాలు, అభ్యసన సామగ్రి రూపకల్పన మొదలయిన కార్యక్రమాలు చేపడ్తారు. నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలులో భాగంగా మాసవారీగా బోధించాల్సిన పాఠాల గురించిన పాఠ్యపథకాల తయారీ, సంగ్రహణాత్మక మూల్యాంకన ప్రశ్నాపత్రాల తయారీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో నిర్వహించుకోవాలి.

మన రాష్ట్రంలో 6,970 స్కూల్ కాంప్లెక్స్‌లు ఏర్పాటయ్యాయి. ఇట్టి కాంప్లెక్స్‌లో 2014 -15 సంవత్సరంలో నిర్వహించే ఆరు కాంప్లెక్స్ సమావేశ వివరాలు కింద సూచించడమైనది.

#### ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి స్కూల్ కాంప్లెక్సు సమావేశాలు నిర్వహించాల్సిన నెలలు - 2014 - 2015

| క్ర, సంఖ్య | మాసం | ప్రాథమిక స్థాయి | ప్రాథమికోన్నత స్థాయి | | | |
|---|---|---|---|---|---|---|
| | | | 1వ వారం | 2వ వారం | 3వ వారం | 4వ వారం |
| 1. | జూన్ | ప్రతి నెల 3వ వారం ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్సు సమావేశాలు నిర్వహించాలి. | తెలుగు / సైన్సు | ఇంగ్లీషు | హిందీ / సోషల్ | గణితం |
| 2. | జులై | | " | " | " | " |
| 3. | ఆగస్టు | | " | " | " | " |
| 4. | సెప్టెంబర్ | | " | " | " | " |
| 5. | అక్టోబర్ | | " | " | " | " |
| 6. | నవంబర్ | | " | " | " | " |
| 7. | డిసెంబరు | | " | " | " | " |
| 8. | జనవరి | | " | " | " | " |
| 9 | ఫిబ్రవరి | | " | " | " | " |
| 10 | మార్చి | | " | " | " | " |
| 11 | ఏప్రిల్ | | " | " | " | " |

**గమనిక :** స్కూల్ కాంప్లెక్సు సమావేశంలో తదుపరి మాసంలో బోధించే పాఠాలకు విద్యా ప్రమాణాలు, సి.సి.ఇ. దృష్టిలో పెట్టుకొని బోధనా ప్రణాళికకు ఉపాధ్యాయ డైరీ రాసుకోవాలి. ఒక్కొక్క సెషన్‌లో ఒక్కొక్క సబ్జక్టును గురించి చర్చించాలి. అవసరమైతే ప్రదర్శన పాఠాల బోధనను నిర్వహించాలి.

### ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- ఉపాధ్యాయులు **పాఠశాల కాంప్లెక్సు సమావేశానికి** హాజరై తరగతి వారీగా, విషయాల వారీగా $SA_2$ (సంగ్రహణాత్మక మూల్యాంకనం) ప్రశ్నాపత్రాలను తయారు చేసుకోవాలి.
- ఉపాధ్యాయులు వరుసగా 3 - 5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- 'విందాం - నేర్చుకుందాం' రేడియో పాఠాలను కాల నిర్ణయ పట్టిక ప్రకారం తరగతి వారీగా వినిపించాలి.
- కంప్యూటర్లు ఉన్న పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత అభ్యసనం అమలు జరిగేలా చూడాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలుపరచాలి. సమీక్షించాలి.
- 1, 2, 3 తరగతులకు అదనపు అభ్యసనం కోసం స్నేహబాల కార్డులను ఉపయోగించాలి.

www.apteachers.inwww.apteachers.in

www.apteachers.in

# పాఠశాల విద్యాశాఖ - తెలంగాణ ప్రభుత్వం

## ప్రాథమిక పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15

## జనవరి - 2015



### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 10-1-2015 నుండి 18-1-2015 వరకు **సంక్రాంతి సెలవులు** (క్రిస్టియన్ యాజమాన్య పాఠశాలలకు మినహా)
- 26-1-2015న **'గణతంత్ర దినోత్సవం'** సందర్భంగా పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల సభ నిర్వహించాలి.
- బాలల సంఘాల పనితీరును సమీక్షించాలి.
- **జిల్లా స్థాయిలో** తెలుగు, గణిత, అభ్యసనా సామగ్రి మేళా, భాషోత్సవ పఠనోత్సవములను నిర్వహించాలి.
- ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులు తదుపరి వారానికి బోధనా ప్రణాళికను తదనుగుణంగా టి.ఎల్.ఎం. తయారు చేసుకోవాలి.
- 3వ వారంలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతిపై చర్చించాలి. తదుపరి మాసానికి లక్ష్యాలను నిర్దేశించాలి.

**పనిదినాలు : 19/24 రోజులు**

### జనవరి - 2015 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | 23. గౌరి సైకిలు<br>24. నెమలిపింఛం<br>25. రాముడి రథం | 18. కాకి తెలివి | 14. పిల్లలమర్రి (8)<br>• తిథులు (1) | 14. బొమ్మగుర్రం (కథనం)<br>15. పల్లెచిత్రం (కథనం) | 15. వృథాచేయం (సంభాషణ) |
| ఇంగ్లీష్ | Fruits and Vegetables | Here is your coin | Mary and Three Bears | His Last Message<br>The Lion King | There was an Old Woman<br>The Clever Jackal |
| గణితం | 100 వరకు ముందు, వెనుక, మధ్య సంఖ్యలు (10)<br>ద్రవ్యం (8) | పరిమాణం (6), కాలం (6)<br>ద్రవ్యం (6) | కొలతలు (6 పీరియడ్లు) | • సమాన భాగాలుగా విభజిద్దాం<br>• స్మార్ట్ టేబుల్స్ | • భిన్నాలు<br>• కారణాంకాలు - గుణిజాలు |
| పరిసరాల విజ్ఞానం | 12. ప్రయాణం (10)<br>• వాహనాలు<br>• వాహనాల బొమ్మలు<br>• నేను చూసిన వాహనాలు | 13. వాహనాలు (10)<br>• వివిధ రకాల వాహనాలు<br>• నా ప్రయాణము | 14. ఏవేవి ఎక్కడెక్కడ (10) | 9. మా ఊరు - చెరువు | 13. శక్తి<br>14. మనదేశం-ప్రపంచం |
| వ్యాయామ- ఆరోగ్య విద్య | మార్చింగ్; వినోదపు క్రీడలు | కెలస్థనిక్స్; మార్చింగ్; అనుకరణ ప్రక్రియలు | యోగా; ఆసనాలు; లయబద్ధమైన కృత్యాలు | యోగా; ఆసనాలు; లయబద్ధమైన కృత్యాలు; వినోదపు క్రీడలు | వినోదపు క్రీడలు; యోగా; ఆసనాలు; లయబద్ధమైన కృత్యాలు |
| | ఆరోగ్యపు అలవాట్లు, వ్యాధుల అవగాహన | ఆరోగ్యపు అలవాట్లు, వ్యాధుల అవగాహన | పరిసరాలు | అలంకరణ సామగ్రి/ వ్యాయామం | ముక్కు బెదరడం నివారణ |
| కళలు- సాంస్కృతిక విద్య | చిత్రలేఖనం: ప్యాటర్న్<br>క్రాఫ్ట్: కాగితం పళ్లెం (సూర్యుడు)<br>పప్పెట్రీ: ఫింగర్ పప్పెట్స్<br>సంగీతం: శాస్త్రీయ సంగీతం<br>థియేటర్: జానపద నృత్యం | చిత్రలేఖనం: ప్యాటర్న్<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (ఈగ)<br>పప్పెట్రీ: ఫింగర్ పప్పెట్స్<br>సంగీతం: శాస్త్రీయ సంగీతం<br>థియేటర్: జానపద నృత్యం | చిత్రలేఖనం: ప్యాటర్న్<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (ఇల్లు)<br>పప్పెట్రీ: ఫింగర్ పప్పెట్స్<br>సంగీతం: శాస్త్రీయ సంగీతం<br>థియేటర్: జానపద నృత్యం | చిత్రలేఖనం: ప్యాటర్న్<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (చెట్టు)<br>పప్పెట్రీ: ఫింగర్ పప్పెట్స్<br>సంగీతం: శాస్త్రీయ సంగీతం<br>థియేటర్: జానపద నృత్యం | చిత్రలేఖనం: ప్యాటర్న్<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (ఫొటోగ్రాఫ్)<br>పప్పెట్రీ: ఫింగర్ పప్పెట్స్<br>సంగీతం: శాస్త్రీయ సంగీతం<br>థియేటర్: జానపద నృత్యం |
| కంప్యూటర్ విద్య - పనివిద్య | | | 14. Tux paint | 14. Tux paint | 14. Tux paint |
| | | | 8. గృహ యాజమాన్యం | 8. గృహ యాజమాన్యం | 8. గృహ యాజమాన్యం |
| విలువల విద్య - జీవన నైపుణ్యాలు | 10. కాకి గూడు | 10. పద్ధతిగా చేద్దాం! | 10. నిజాయితీగా ఉందాం! | 10. నిర్భయంగా మాట్లాడుదాం! | 10. మూఢనమ్మకం |

### రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధిపత్రం-2011 మౌలిక సూత్రాలు (Key Principles)

- పిల్లలు తమకున్న సహజమైన శక్తిసామర్థ్యాల ఆధారంగా నేర్చుకునేలా ప్రధానంగా దృష్టిపెట్టడం.
- పిల్లల భాష, సమాజంలోని వివిధ రకాలైన జ్ఞాన వ్యవస్థలను గౌరవించడం, వాటిని అభ్యసనంలో వినియోగించడం.
- ఈ జ్ఞానాన్ని బడిబయటి జీవితంతో తదుపరి అభ్యసనంతో అనుసంధానం చేయడం.
- జ్ఞానమంటే సమాచారం కాదు. పిల్లలు తమకున్న అనుభవాలు, శక్తిసామర్థ్యాలు, ఆలోచనలతో జ్ఞానాన్ని నిర్మించుకోవాలి. ఈ జ్ఞానాన్ని బడి బయటి జీవితంతో, తదుపరి అభ్యసనంతో అనుసంధానం చేయడం.

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- ఉపాధ్యాయులు వరుసగా 3-5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్ళకు వెళ్ళి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- 'విందాం-నేర్చుకొందాం' రేడియో పాఠాలను కాల నిర్ణయ పట్టిక ప్రకారం తరగతి వారీగా వినిపించాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలుపరచాలి-సమీక్షించాలి.
- మాసవారీ నివేదికలు యం.ఆర్.సి.కి. అందచేయాలి.
- వారానికి కనీసం ఒకసారి పిల్లలందరికీ మాస్‌డ్రిల్ నిర్వహించాలి.
- మొదటి వారంలో పిల్లలందరికి **చివరి (రెండవ) ఆరోగ్య పరీక్షలు** నిర్వహించాలి.
- 1,2,3 తరగతులలో అదనపు అభ్యసనం కోసం స్నేహబాలకార్డులను ఉపయోగించాలి.
- 30.1.2015న **గాంధీజీ వర్ధంతి - 'అమరవీరుల సంస్మరణ దినం'** నిర్వహించాలి. అమరవీరులను స్మరించుట జరగాలి.

- బట్టీ విధానాలకు స్వస్తిపలకడం. వీటి స్థానాల్లో ప్రతి చర్యలు (Interactions), ప్రాజెక్టు పనులు, అన్వేషణలు (Explorations), ప్రయోగాలు, విశ్లేషణలు వంటి పద్ధతుల ద్వారా పిల్లలు అర్థవంతంగా నేర్చుకోవడం.
- నేర్చుకోవడాన్ని పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం విద్యాప్రణాళికలో అవకాశాలు కల్పించడం. ఇందుకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను ఆధునీకరించడం.
- నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని (CCE - Continuous Comprehensive Evaluation) అమలు చేయడం ద్వారా పరీక్షలను సరళీకరించడం, బోధనాభ్యసన ప్రక్రియల్లో మూల్యాంకనాన్ని అంతర్భాగం చేయడం. పిల్లలు ఎంత నేర్చుకున్నారని తెలుసుకోవడానికి బదులు ఎలా నేర్చుకుంటున్నారు? ఎలా అభివృద్ధిపరచడంపై దృష్టిపెట్టడం (Assessment for learning).
- పాఠ్యప్రణాళికలోని విభిన్న అంశాలను సమ్మిళితం చేస్తూ అర్థవంతంగా నేర్చుకోవడానికి వీలుగా విమర్శనాత్మక మరియు సామాజిక నిర్మాణాత్మక (Social Constructivism) విధానాలను తులనాత్మక/ విమర్శనాత్మక (Critical Pedagogy) బోధనా విధానాల ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించడం.
- పిల్లల నేపథ్యం, సంస్కృతి, అనుభవాలు, స్థానిక అంశాలకు తరగతిగదిలో ప్రాధాన్యత కల్పించడం.

www.apteachers.inwww.apteachers.in

www.apteachers.in


# పాఠశాల విద్యాశాఖ – తెలంగాణ ప్రభుత్వం

## ప్రాథమిక పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15

## ఫిబ్రవరి - 2015

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- జనవరి, ఫిబ్రవరి మాసాల్లో పూర్తయిన పాఠాల ఆధారంగా చివరి నిర్మాణాత్మక మూల్యాంకనం ($FA_4$) ఫలితాలను CCE రిజిష్టరులో నమోదు చేయాలి.
- 28-2-2015న **"జాతీయ వైజ్ఞానిక దినోత్సవం"** సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించే విజ్ఞాన మేళాకు పిల్లలు, ఉపాధ్యాయులు సిద్ధం కావాలి.
- ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులు తదుపరి వారానికి బోధనా ప్రణాళికను తదనుగుణంగా టి.ఎల్.ఎం. తయారు చేసుకోవాలి.
- 3వ వారంలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతిపై చర్చించాలి. తదుపరి మాసానికి లక్ష్యాలను నిర్ధేశించాలి.
- బాలల సంఘాలను సమీక్షించాలి.



## పనిదినాలు : 22 రోజులు

## ఫిబ్రవరి - 2015 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | 26. తాళంచెవి<br>27. మేఘాలు<br>28. పొడుపు కథలు | 19. తెలుగు నెలలు<br>20. ఆణిముత్యాలు | 15. చెట్టుకోరిక (8)<br>• బంగారుపాప (1)<br>16. ఆణిముత్యాలు (10) | • చిత్రకళ (వ్యాసం)<br>16. మాటల ప్రయాణం (కథనం) | 16. శతకపద్యాలు (పద్యాలు)<br>• అన్నదమ్ముల కథ (కథ) |
| ఇంగ్లీష్ | Princes Tomato's marriage | What is my name? | The Animals School | Unit – 7<br>Ekalavya Our Lips and Our Ears Honesty | Unit – 7 I was Bad at Cricket Our Legacy A Flying Game |
| గణితం | కాలం (13)<br>• పొడవు<br>• బరువు పరిమాణం (10) | ఆకారాలు (12)<br>నమోదు చేయడం (11) | కాలం పేజీ. నం. (13)<br>నిత్యజీవితంలో గణితం పేజీ. నం (6) | • స్మార్ట్ టేబుల్స్<br>• అంచులు సరిహద్దులు<br>• ఒకే విధమైన సగాలు • అమరికలు | • సౌష్ఠవం<br>• అమరికలు<br>• గోల్కొండ కోటకు విహారయాత్ర |
| పరిసరాల విజ్ఞానం | 13. మంచి అలవాట్లు (10)<br>• నేనొకమంచి అమ్మాయిని, అబ్బాయిని ఎందుకంటే • మా టీచర్‌కి నేనంటే ఇష్టం<br>14. దుకాణాలు (7)<br>• దుకాణాలలో మనం ఏం కొంటాం? | 14. మంచి అలవాట్లు (10)<br>• రోజూ పాటించే మంచి అలవాట్లు<br>• జట్లలో పనిచేయడం<br>15. దుకాణాలు (7)<br>• రకరకాల దుకాణాలు | 13. మన ప్రభుత్వం | 10. మన ఆహారం – మన ఆరోగ్యం<br>11. ఊరు నుండి ఢిల్లీకి | 15. మన రాజ్యాంగం |
| వ్యాయామ–ఆరోగ్య విద్య | వామింగ్ అప్; మార్చింగ్; వినోదపు క్రీడలు | వామింగ్ అప్; మార్చింగ్; జిమ్నాస్టిక్స్; వినోదపు క్రీడలు | యోగా; ఆసనాలు; లయబద్ధమైన కృత్యాలు | యోగా; ఆసనాలు; లయబద్ధమైన కృత్యాలు | మార్చింగ్; యోగా; వినోదపు క్రీడలు; లయబద్ధమైన కృత్యాలు |
| | సామాజిక ఆరోగ్యం | సామాజిక ఆరోగ్యం | ప్రయాణంలో వాంతులు | పెరటితోట | పీచు పదార్థాలు; నీటిలో కరిగేవి |
| కళలు–సాంస్కృతిక విద్య | చిత్రలేఖనం:వస్తువులను చూసిబొమ్మలు గీయడం<br>క్రాఫ్ట్: ఒరిగామి (పక్షి)<br>పప్పెట్రీ: ఫింగర్ పప్పెట్స్<br>సంగీతం: శాస్త్రీయ సంగీతం<br>థియేటర్: శాస్త్రీయ నృత్యం | చిత్రలేఖనం:వస్తువులను చూసిబొమ్మలు గీయడం<br>క్రాఫ్ట్: కొలాజ్ వర్క్ (పక్షి)<br>పప్పెట్రీ: స్టిక్ & ఫింగర్ పప్పెట్స్<br>సంగీతం: శాస్త్రీయ సంగీతం<br>థియేటర్: శాస్త్రీయ నృత్యం | చిత్రలేఖనం:వస్తువులను చూసిబొమ్మలు గీయడం<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (ఇల్లు)<br>పప్పెట్రీ: ఫింగర్ పప్పెట్స్<br>సంగీతం: శాస్త్రీయ సంగీతం<br>థియేటర్: శాస్త్రీయ నృత్యం | చిత్రలేఖనం:వస్తువులను చూసిబొమ్మలు గీయడం<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (ఏనుగు)<br>పప్పెట్రీ: ఫింగర్ పప్పెట్స్<br>సంగీతం: శాస్త్రీయ సంగీతం<br>థియేటర్: శాస్త్రీయ నృత్యం | చిత్రలేఖనం:వస్తువులను చూసిబొమ్మలు గీయడం<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (వాల్ హెంగ్)<br>పప్పెట్రీ: ఫింగర్ పప్పెట్స్<br>సంగీతం: శాస్త్రీయ సంగీతం<br>థియేటర్: శాస్త్రీయ నృత్యం |
| కంప్యూటర్ విద్య – పనివిద్య | | | 15. Tux typing tutor<br>16. Microsoft Windows | 15. Tux typing tutor<br>16. Microsoft Windows | 15. Tux typing tutor<br>16. Microsoft Windows |
| | | | 9. వినయోగదారుల విజ్ఞానం | 9. వినయోగదారుల విజ్ఞానం | 9. వినయోగదారుల విజ్ఞానం |
| విలువల విద్య – జీవన నైపుణ్యాలు | 11. కలసి ఆడుదాం | 11. ఎవరైనా ఒక్కటే | 11. అన్యాయం | 11. అందరూ సమానమే | 11. గుణపాఠం |

## జవహర్ బాల ఆరోగ్య రక్ష (JBAR)

ఆరోగ్యమే మహాభాగ్యమని మనందరికీ తెలుసు. ఆరోగ్యవంతమైన పిల్లలతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుంది. ప్రజారోగ్య విభాగంలోని వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పిల్లల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా విద్యాశాఖ చేపట్టిన చక్కని కార్యక్రమం 'జవహర్ బాల ఆరోగ్య రక్ష'. 2010 నవంబర్ 14వ తేదీ బాలల దినోత్సవం రోజున ప్రారంభమైన ఈ కార్యక్రమం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. సర్వశిక్ష అభియాన్ (రాజీవ్ విద్యా మిషన్) వైద్య ఆరోగ్య శాఖతో కలిసి ప్రతిష్టాత్మకంగా అమలుజరుగుతున్న ఈ కార్యక్రమంలోని విశేషాలు గమనిద్దాం.

- ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ **G.O. Ms. No. 316** - ఉపాధ్యాయుల సహకారంతో పారామెడికల్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని పిల్లలందరికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం.
- స్క్రీనింగ్ పరీక్షల తరువాత 15 రోజులలోపల మండల స్థాయిలోనూ తరువాత జిల్లా స్థాయిలోనూ రెఫరల్ సమాచారాన్ని కంప్యూటరీకరించడం.
- పాఠశాల స్థాయిలో ప్రతి సంవత్సరం విద్యా పక్షోత్సవాలలో భాగంగా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించడం. ఇందుకోసం మండల స్థాయి బృందాలను ఏర్పాటు చేసుకొని 15 రోజుల లోపల పూర్తిచేయడం.
- పరిశీలనా బృందాలను ఏర్పాటుచేసుకొని వైద్యపరీక్షల నిర్వహణను తనిఖీ చేయడం.
- అన్ని స్థాయిలలోని కమిటీలు రెండు నెలలకొకసారి సమీక్షలు జరిపి కార్యక్రమ అమలును పరిశీలించి అమలు జరిగేలా చూడడం.
- NRHM/ RVM (SSA) సూచనల మేరకు సమీక్షలు నిర్వహించడం.
- ఏఏ పిల్లలను ఎక్కడికి రెఫర్ చేశామో గుర్తించి పర్యవేక్షణ చేస్తూ కార్యక్రమం అమలుజరిగేలా చూడాలి.
- స్వచ్ఛంద సంస్థలు, లైన్స్‌క్లబ్, కార్పోరేట్ సంస్థల నుండి అవసరమైన సహకారం తీసుకోవడం.
- దంత సంరక్షణ, కంటి సంరక్షణ (చిన్నారి చూపు), నట్టల నివారణ (Deworming), రక్తహీనత నిర్మూలన (WIFS), చేతులు శుభ్రం చేసుకోవడం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వార్తాపత్రికలలో తగిన ప్రచారం లభించేలా చూడడం.
- ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలందరికీ నిర్దేశిత ప్రణాళిక ప్రకారం వ్యాధినిరోధక టీకాలు ఇప్పించడం.
- మదర్సాలు, కె.జి.బి.వి. లు, ఒ.ఎస్.సి. లతో సహా అన్ని విద్యాసంస్థలల్లోని పిల్లలందరికీ ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం.
- మధ్యాహ్న భోజన నిర్వాహకులు, ఆరోగ్య కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల సహాయకులు మొదలైన వారందరినీ పిల్లల ఆరోగ్య కార్యక్రమం, జవహర్ బాల ఆరోగ్య రక్షలో భాగస్వాములను చేయడం. శిక్షణ నిర్వహించడం.
- పాఠశాలలో ప్రతి గురువారం "స్కూల్ హెల్త్ డే" గాను, ప్రతి మంగళవారం "రిఫరల్ డే" గాను నిర్వహించాలి.

### ఈ నెలలో చేయాల్సిన కార్యక్రమాలు

- ఉపాధ్యాయులు వరుసగా 3–5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్ళకు వెళ్ళి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- 'విందాం – నేర్చుకుందాం' రేడియో పాఠాలను కాలనిర్ణయ పట్టిక ప్రకారం తరగతి వారీగా వినిపించాలి.
- చివరి వారంలో **"S.M.C"** సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిని ప్రదర్శించాలి. పిల్లల హాజరు (అనుపస్థితి, డ్రాపవుట్), మధ్యాహ్న భోజనం అమలు, పాఠశాల నిధుల వినియోగం మొదలగు వాటిపై చర్చించాలి.
- కంప్యూటర్లు ఉన్న పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత అభ్యసనం అమలు జరిగేలా చూడాలి.
- నెలకు నిర్ధారించిన ప్రాజెక్టు పనులను పిల్లలతో చేయించాలి. ఈ మాసంలో గ్రామంలోని ఒకరు లేదా ఇద్దరు **పేరు, ప్రఖ్యాతలు** పొందిన వ్యక్తులను (ఇంజనీరు, డాక్టరు, ఎన్.జి.ఓ.లు వక్తలు.....) పాఠశాలకు ఆహ్వానించి ముఖాముఖి ద్వారా వారి అనుభవాలను విద్యార్థులకు తెలియజేయాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలుపరచాలి. సమీక్షించాలి.
- 1–3 తరగతులలో అదనపు అభ్యసనం కోసం స్నేహబాల కార్డులు ఉపయోగించాలి.

www.apteachers.inwww.apteachers.in

# పాఠశాల విద్యాశాఖ – తెలంగాణ ప్రభుత్వం

# ప్రాథమిక పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15

## మార్చి - 2015

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 5-3-2015న ($FA_4$) ఫలితాల ప్రగతి పత్రాలను పిల్లలకు పంపిణీ చేయాలి.
- ఫలితాల ఆధారంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక అభ్యసన కృత్యాలు నిర్వహించాలి.
- **'పాఠశాల వార్షికోత్సవం'** నిర్వహించాలి.
- 3వ వారంలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిపై చర్చించాలి. తదుపరి మాసానికి లక్ష్యాలను నిర్దేశించాలి.
- ఉపాధ్యాయులందరూ **పాఠశాల కాంప్లెక్స్** సమావేశానికి హాజరై మూడవ సంగ్రహణాత్మక మూల్యాంకనం ($SA_3$) కోసం ప్రశ్నపత్రాలపై చర్చించి నమూనా ప్రశ్నపత్రాలను తరగతి, విషయ వారీగా తయారుచేసుకోవాలి.
- ఉపాధ్యాయులు వరుసగా 3-5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్ళకు వెళ్ళి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- 'విందాం – నేర్చుకుందాం' రేడియో పాఠాలను కాలనిర్ణయ పట్టిక ప్రకారం తరగతి వారీగా వినిపించాలి.



### పనిదినాలు : 22 రోజులు

### మార్చి - 2015 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | పునఃశ్చరణ | పునఃశ్చరణ | పునఃశ్చరణ | పునఃశ్చరణ | పునఃశ్చరణ |
| ఇంగ్లీష్ | Revision | Together we pull | Birbal outwits the Cheat | Unit – 8 My Letters, My Memories Riddles The Blind Boy | Unit-8 Will Power Keep Your Spirits High 1. Thomas Alva Edison 2. Glenn Cunningham 3. Louis Braille |
| గణితం | పునఃశ్చరణ | పునఃశ్చరణ | నిత్యజీవితంలో గణితం పేజి. నం (4)<br>దత్తాంశ వివరణ పేజి. సం. 10<br>అమరికలు పేజి. నం. 10 | • అమరికలు<br>• గణితం మన చుట్టూనే ఉంది | • గోల్కొండ కోటకు విహారయాత్ర |
| పరిసరాల విజ్ఞానం | పునఃశ్చరణ | పునఃశ్చరణ | పునఃశ్చరణ | 12. భారతదేశ చరిత్ర – సంస్కృతి | 16. బాలల హక్కులు |
| వ్యాయామ-ఆరోగ్య విద్య | వామింగ్ అప్; మార్చింగ్; కెలస్థనిక్స్; వినోదపు క్రీడలు | వామింగ్ అప్; మార్చింగ్; కెలస్థనిక్స్; వినోదపు క్రీడలు | కెలస్థనిక్స్; యోగా; ఆసనాలు; లయబద్ధమైన కృత్యాలు | జిమ్నాస్టిక్స్; యోగా; లయబద్ధమైన కృత్యాలు | కెలస్థనిక్స్; యోగా; ఆసనాలు; లయబద్ధమైన కృత్యాలు; వినోదపు క్రీడలు |
| | సామాజిక ఆరోగ్యం | సామాజిక ఆరోగ్యం | ప్రయాణంలో వాంతులు | పెరటితోట | పీచు పదార్థాలు; నీటిలో కరిగనవి |
| కళలు – సాంస్కృతిక విద్య | చిత్రలేఖనం: గీసిన బొమ్మలకు రంగులేయడం<br>క్రాఫ్ట్: ఒరిగామి (పడవ)<br>పప్పెట్రీ: ఫింగర్, స్టిక్ పప్పెట్స్<br>సంగీతం: శాస్త్రీయ సంగీతం<br>థియేటర్: శాస్త్రీయ నృత్యం | చిత్రలేఖనం: గీసిన బొమ్మలకు రంగులేయడం<br>క్రాఫ్ట్: కొలాజ్ వర్క్ (పూలతోట)<br>పప్పెట్రీ: ఫింగర్, స్టిక్ పప్పెట్స్<br>సంగీతం: శాస్త్రీయ సంగీతం<br>థియేటర్: శాస్త్రీయ నృత్యం | చిత్రలేఖనం: గీసిన బొమ్మలకు రంగులేయడం<br>క్రాఫ్ట్: కాగితపు పళ్లెం (గుడ్లగూబ)<br>పప్పెట్రీ: ఫింగర్, స్టిక్ పప్పెట్స్<br>సంగీతం: శాస్త్రీయ సంగీతం<br>థియేటర్: శాస్త్రీయ నృత్యం | చిత్రలేఖనం: గీసిన బొమ్మలకు రంగులేయడం<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (ఏనుగు)<br>పప్పెట్రీ: ఫింగర్/ స్టిక్ పప్పెట్స్<br>సంగీతం: శాస్త్రీయ సంగీతం<br>థియేటర్: శాస్త్రీయ నృత్యం | చిత్రలేఖనం: గీసిన బొమ్మలకు రంగులేయడం<br>క్రాఫ్ట్: పేపర్ కట్టింగ్ (వాల్ హెంగ్)<br>పప్పెట్రీ: ఫింగర్/ స్టిక్ పప్పెట్స్<br>సంగీతం: శాస్త్రీయ సంగీతం<br>థియేటర్: శాస్త్రీయ నృత్యం |
| కంప్యూటర్ విద్య – పనివిద్య | | | 17. Microsoft Paint<br>18. Internet | 17. Microsoft Paint<br>18. Internet | 17. Microsoft Paint<br>18. Internet |
| | | | పర్యావరణ విద్య | పర్యావరణ విద్య | పర్యావరణ విద్య |
| విలువల విద్య – జీవన నైపుణ్యాలు | 12. మారిన అశోక్ | 12. భూతదయ | 12. వాటికీ బాధ కల్గుతుంది | 12. సాయం చేద్దాం! | 12. మేలు చేద్దాం! |

### విద్యాప్రమాణాల (Academic Standards) సాధనకు విషయవారీ ప్రధానాంశాలు

**1) తెలుగు**

1. వినడం, ఆలోచించి మాట్లాడడం 2. చదవడం,అర్థంచేసుకుని చెప్పడం
3. స్వీయరచన 4. పదజాలాభివృద్ధి
5. సృజనాత్మక వ్యక్తీకరణ 6. భాషను గురించి తెలుసుకోవడం
7. ఇతరులను ప్రశంసించడం

**2) ఆంగ్లము**

1. Listening and Responding 2. Reading Comprehension
3. Conventions of Writing 4. Vocabulary
5. Awareness on Grammar
6. Creative Expressions - Oral & Written (Discourses)

**3) గణితం**

1. సమస్య సాధన 2. కారణాలు చెప్పడం-నిరూపణ
3. వ్యక్తీకరణ 4. సంధానాలు
5. ప్రాతినిధ్యపరచడం, దృశ్యీకరించడం

**4) పరిసరాల విజ్ఞానం**

1. విషయావగాహన 2. ప్రశ్నించడం – పరికల్పనలు
3. ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు 4. సమాచార నైపుణ్యాలు-ప్రాజెక్టు పనులు
5. బొమ్మలు గీయడం, నమూనాలు తయారుచేయడం
6. సౌందర్యాత్మక స్పృహ – వైఖరులు ప్రశంస
7. జీవ వైవిధ్యం – నిత్యజీవిత వినియోగం

**5) కళలు – సాంస్కృతిక విద్య**

1. రంగులు వేయడం, చిత్రాలు గీయడం, అలంకరణ
2. నమూనాలు, బొమ్మల తయారీ
3. ఒరిగామి, టాన్‌గ్రామ్
4. కుట్లు, అల్లికలు
5. పాటలు పాడడం, విని ప్రశంసించడం
6. స్థానిక కళారూపాలు ప్రదర్శించడం
7. నాటకీకరణ, పాత్రపోషణ, మైమ్
8. వాద్యపరికరాల వినియోగం

**6) ఆరోగ్య – వ్యాయామవిద్య**

1. ఆసక్తిగా పాల్గొనడం 2. నియమ నిబంధనలు పాటించడం
3. క్రీడాస్ఫూర్తి, ప్రశంస 4. ప్రత్యేక నైపుణ్యాలు
5. శారీరక వికాసం 6. వ్యక్తిగత పరిశుభ్రత
7. పరిసరాల పరిశుభ్రత 8. ఆరోగ్య, ఆహారపుటలవాట్లు

**7) విలువల విద్య – జీవననైపుణ్యాలు**

1. విచక్షణా పరిజ్ఞానం 2. సోదరభావం
3. సహనం, దయ 4. వ్యక్తి విలువలు హక్కుల పరిరక్షణ

**8) పని – విద్య**

1. నమూనాలు వస్తువుల తయారీ 2. పనిముట్లు సామగ్రి వినియోగం
3. వృత్తుల సేవల వినియోగం 4. ఉత్సవాలలో పాల్గొనడం

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- సిలబస్ పూర్తయినందున సామర్థ్యాల వారిగా పిల్లలకు పునరభ్యాసం కల్పించాలి. పునశ్చరణ కార్యక్రమాలు నిర్వహించాలి.
- కంప్యూటర్లు ఉన్న పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత అభ్యసనం అమలు జరిగేలా చూడాలి.
- నెలకు నిర్ధారించిన ప్రాజెక్టు పనులను పిల్లలతో చేయించాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలుపరచాలి, సమీక్షించాలి.
- 1 – 3 తరగతులలో అదనపు అభ్యసనం కోసం స్నేహబాలకార్డులు ఉపయోగించాలి.
- ఈ మాసంలో విద్యార్థులకు తగినటువంటి **పోటీపరీక్షలను** మరియు సహపాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలపై **కృత్యాలను** నిర్వహించాలి.
- **"బాలికా చేతన"** కార్యక్రమంలో భాగంగా బాలికలచే **సాంస్కృతిక కార్యక్రమాలు** నిర్వహించాలి.
- ఆరోగ్యం, పరిశుభ్రతపై గోష్టులు నిర్వహించాలి. పిల్లలకు వేసవిలో తీసుకునే జాగ్రత్తలపై కూడా చర్చింపజేయాలి.
- పిల్లలందరితో మార్చి మాసాంతం వరకు నిర్వహించిన నిర్మాణాత్మక మూల్యాంకనాలు, పిల్లల డైరీ, టీచర్ డైరీ, పిల్లల ప్రదర్శనలను అందరూ విద్యార్థులు పరిశీలించేలా కార్యక్రమాన్ని నిర్వహించాలి.

www.apteachers.in

# పాఠశాల విద్యాశాఖ – తెలంగాణ ప్రభుత్వం

## ప్రాథమిక పాఠశాల విద్యా విషయక క్యాలెండర్ 2014-15

## ఏప్రిల్ - 2015



### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 13-4-2015 నుండి 18-4-2015 వరకు రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనం ($SA_3$ ) జరపాలి.
- 21.4.2015 వరకు CCE రిజిష్టరులో పిల్లల ప్రగతిని నమోదు చేయాలి. పిల్లల ప్రగతి పత్రాలను పూరించాలి.
- 23-4-2015న (చివరి పనిదినం) ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేసి రాబోయే విద్యా సంవత్సరానికి కావలసిన ప్రణాళికను రూపొందించుకోవాలి.
- 23.4.2015 పిల్లలకు ప్రగతి పత్రాలను పంపిణీ చేయాలి.

### పనిదినాలు : 17 రోజులు

### ఏప్రిల్ - 2015 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు |
| ఇంగ్లీష్ | Revision Annual Exams | Revision Annual Exams | Revision Annual Exams | Revision Annual Exams | Revision Annual Exams |
| గణితం | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు |
| పరిసరాల విజ్ఞానం | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు |
| వ్యాయామ-ఆరోగ్య విద్య | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు |
| కళలు - సాంస్కృతిక విద్య | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు |
| కంప్యూటర్ విద్య - పనివిద్య | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు |
| విలువల విద్య - జీవన నైపుణ్యాలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ వార్షిక పరీక్షలు |

### తెలంగాణ సర్వ శిక్షా అభియాన్ ద్వారా ప్రత్యేక అవసరాలు గల (వికలాంగ) పిల్లలకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు - వివరాలు

సర్వజనీన సార్వత్రిక విద్య, విద్యాహక్కు చట్టం- 2009 అమలులో భాగంగా మన రాష్ట్రంలోని బడిఈడు గల ప్రత్యేక అవసరాలు గల పిల్లలను బడిలో చేర్పించి, అందరితో పాటు చదువును అభ్యసించే విధంగా వారికి అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నది. అందులో భాగంగానే ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించడం, వైకల్య నిర్ధారణ, ఉపకరణాల పంపిణీ, ఇంటి వద్దనే విద్య, చిన్నపాటి శస్త్ర చికిత్సలకు సహకారం వంటి అనేక కార్యక్రమాలను చేపడుతోంది.

- ప్రత్యేక అవసరాలు గల పిల్లలు స్వతంత్రంగా, సులభంగా బడి ఆవరణలో తిరగడానికిగానూ రైలింగ్‌తో కూడిన ర్యాంపులను నిర్మించడం ఇప్పటివరకు 32,591 బడుల్లో ఈ విధమైన భౌతిక అడ్డంకులు లేని బడి వాతావరణం కల్పించటం జరిగినది.
- ఏ బడిలో అయితే సెరిబ్రల్ పాల్సీ వంటి వైకల్యంగల విద్యార్థులు ఉన్నారో, ఆ బడుల్లో ప్రాధాన్యత మేరకు వీరి సౌలభ్యం కోసం ర్యాంపులతో కూడిన అనుకూలమైన టాయిలెట్లు నిర్మించడం.
- దేశంలోనే మొదటి సారిగా మన రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలను చిన్న వయస్సులోనే గుర్తించి వారికి అవసరమైన ఫిజియోథెరఫీ, స్పీచ్‌థెరఫీ, దృష్టి ప్రేరణ, చిన్నతనం నుండే ప్రత్యేక పద్ధతుల ద్వారా బోధన, తల్లిదండ్రులకు శిక్షణ మరియు కౌన్సిలింగ్ వంటి సేవలతో పాటు రెఫరల్ సేవలు వారికి అందుబాటులో అందించటం కోసం, ప్రతి 3 మండలాలకు ఒక చోట ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగింది.
- తీవ్ర, అతితీవ్ర వైకల్యం కలిగి బడికి వెళ్లలేని పిల్లలకు ఇంటివద్దనే విద్యను అందించటం కోసం ప్రత్యేక శిక్షణ పొందిన 1,470 రిసోర్సు ఉపాధ్యాయులను ప్రతి మండలంలో నియమించి విద్యను అందించడం జరుగుచున్నది.
- బడిలో చేరిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రత్యుపాయ బోధన (రెమిడియల్ టీచింగ్) చేయడానికి 1,485 మంది ఐటినరెంట్ టీచర్స్‌ను తరగతి ఉపాధ్యాయులకు అదనంగా నియమించడం జరిగింది.
- 41,046 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు గత మూడు సంవత్సరాలలో అవసరమైన ఉపకరణాలు-వినికిడి యంత్రాలు, చక్రాల కుర్చీలు, మూడు చక్రాల సైకిళ్ళు, చంక కర్రలు, రౌలేటర్స్, కాలిపర్స్ మొదలైనవి అందించడం జరిగినది.
- చిన్నపాటి శస్త్ర చికిత్సల ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఆత్మ విశ్వాసం పెంచుటకు వీలుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించటం జరుగుచున్నది. ఇప్పటి వరకు 4,864 మంది పిల్లలకు చిన్నపాటి శస్త్రచికిత్సలు చేయించడం జరిగింది.
- సహాయకుల సహాయంతో పాఠశాలలకు హాజరగుచున్న 8,106 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రతి నెలా ఎస్కార్టు అవలెన్సు జరుగుతుంది.
- ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజయో థెరఫీ అందించుటకు గాను నిపుణులైన 476 మంది ఫిజియోథెరఫిస్టులను మండలాల వారీగా నియమించడం జరిగింది.
- బడిలో చేరిన చూపులేని విద్యార్థుల కోసం బ్రెయిలీ లిపిలో రూపొందించిన పాఠ్యపుస్తకాలను అందించటం జరుగుచున్నది.
- ఉపాధ్యాయులందరికీ ఈ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బోధించాల్సిన పద్ధతులు, మెళుకువలతో పాటు అవసరమైన బోధనోపకరణాలను ఉపయోగించే విధానాలను శిక్షణా కార్యక్రమాల ద్వారా తెలియజేయడం జరుగుచున్నది.
- వీటితో పాటు మధ్యలో బడిమానిన/ బడికి ఎప్పుడూ వెళ్లని ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ప్రత్యేక శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి గరిష్టంగా రెండు సంవత్సరముల వరకు శిక్షణ ఇప్పించి, తిరిగి వారిని సాధారణ పాఠశాలలో చేర్పించటం జరుగుచున్నది.
- ప్రతి జిల్లాలో రెండేసి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు ప్రత్యేక అవసరాలు గల బడిబయటి బాలికల కోసం కేటాయించి, ప్రతి విద్యాలయంలో 20 మందికి ప్రవేశాలను కల్పించడం జరిగింది.
- రాజీవ్ విద్యామిషన్ (ఎస్.ఎస్.ఎ) ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించడానికి వారి తల్లిదండ్రులకు, ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇవ్వడం జరుగుచున్నది.
- రాష్ట్రంలోని సుమారు 80 లక్షల మంది బడి ఈడు పిల్లలందరికీ కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా సుమారుగా 4.5 లక్షల మంది పిల్లలకు అవసరమైన ఉపకరణాలు ఇవ్వడం, ఏడు వేల మంది పిల్లలకు శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుంది.

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 24-4-2015 నుండి 11-6-2015 వరకు పాఠశాలకు **వేసవి సెలవులు.**
- 23-04-2015న **SMC** సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిని ప్రదర్శించాలి. వార్షిక ఫలితాల గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలి. రాబోయే విద్యా సంవత్సరంలో పిల్లలను చేర్పించడం పాఠశాల ప్రగతి మొదలగు అంశాలపై చర్చించాలి.
- బాలల సంఘాలను సమీక్షించాలి.

www.apteachers.inwww.apteachers.in